
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 01, సెప్టెంబర్ 2024 16 పేజీలు



## వర్షాలపై జిల్లా ప్రజలను అప్రమత్తం చేసిన
# జిల్లా కలెక్టర్




*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*
జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన చోట సహాయ సహకారాలు అందించాలన్నారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు

16లో...

## రిజర్వేషన్‌ల ఖరారుకు
# కసరత్తు

**రిజర్వేషన్‌ల ఖరారు తరువాతే నోటిఫికేషన్ విడుదల**
**సెప్టెంబర్ 21న ఓటర్ల తుది జాబితాల ప్రకటన**
**ఓటర్ల జాబితాల తయారీపై ఫోకస్**
**రిజర్వేషన్‌ల నిర్ణయం ప్రభుత్వానిదే**
**గ్రామాల్లో మొదలైన ఎన్నికల హడావుడి**



*ప్రభాతవార్త, సూర్యాపేట :*
గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వ హించ నున్నట్లు, రిజర్వేషన్‌లు ఖరారు కాగానే నోటిఫికేషన్ జారీ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సమాయత్త మవుతుంది. రిజర్వేషన్‌ల ఖరారు ప్రభుత్వం చేయాల్సి ఉంది. సుప్రీంకోర్టు మార్గ దర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్‌లు ంటాయని రాష్ట్రష ఎన్నికల కమీషనర్ స్పష్టం చేశారు. ఎన్ని కలను పారదర్శకంగా మూడు దశల్లో పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించింది. దీంతో గ్రామాల్లో గ్రామపంచాయతీల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ఎక్కడ చూసినా రిజర్వేషన్‌ల చర్చ కొనసాగుతుంది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావాహులు రిజర్వేషన్‌లుఖరారుపై ఫోకస్ పెట్టారు. శాసనసభ ఎన్నికల జాబితాల ఆధారంగా వార్డులు, గ్రామపంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలను రూపొందించ నున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆయా జిల్లాల కలెక్టర్‌లకు ఆదేశాలు జారీ చేసింది. ఓటర్లముసాయిదా జాబితాలను వచ్చే నెల 6న గ్రామపంచాయతీలో ప్రచురించనున్నారు. ఆ తరువాత మండల, జిల్లా స్థాయిల్లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసి వారి సూచనలు, సలహాలు స్వీకరించాలని కలెక్టర్‌లను ఎన్నికల కమిషనర్ ఆ దే

వివరాలు 2లో..

16లో...

## పరిశుభ్రతకై
# పక్వాడ





**విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు**
**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కార్యాచరణ**
**ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కార్యక్రమ నిర్వహణకు ఏర్పాట్లు**

*ప్రభాతవార్త, సూర్యాపేట :*
వర్షాలు కురుస్తు న్నాయి. సీజనల్ వ్యాధులు ప్రబలు తున్నాయి. దోమల తీవ్రతను తట్టుకోలేని పరిస్థితి నెలకొంది. దోమకాటుకు జనం జ్వరాల భారిన పడుతున్నారు. డెంగ్యూ, మలేరియా తదితర జ్వరాలతో జనం ఆసుపత్రుల బాటు పడుతున్నారు. ఏ ఆసుపత్రి చూసినా జ్వరాల భారిన పడిన రోగులతో నిండిపోయాయి. ఇప్పటికే ప్రభుత్వం, వైద్యశాఖ అధికారులు సీజనల్ వ్యాధులు ప్రజలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయినప్పటికి పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులు నిత్యం సూచిస్తున్నారు. గ్రామాల్లో వైద్య శిభిరాలను నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఈ క్రమంలో రాఊష ప్రభుత్వం విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతతో భాగంగా అవగాహన కల్పించేందుకు నేటి నుంచి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 15 వరకు స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు సిద్ధమయ్యారు. స్వచ్ఛత పక్షోత్స వాల్లో భాగంగా స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నల్గొండ జిల్లాలో 2,314 ప్రాథమిక పాఠశాలలు, 279 ప్రాథమికోన్నత, 617 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో వేలమంది విద్యార్థులు చదువుతున్నారు. వారిలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిచేందుకు స్వచ్ఛ పక్వాడ నిర్వహిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 700 ప్రాథమిక, 81 ప్రాథమికోన్నత, 217 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 1,126 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి జిల్లాలో 488

వివరాలు 2లో..

2లో...

## ఆగని కల్తీ మద్యం
# విక్రయాలు జోరు



**అనారోగ్యానికి గురవుతున్న పల్లె ప్రజానీకం**
**వైన్‌షాప్ యజమానుల చేతిలో కీలు బొమ్మగా ఆబ్కారీశాఖ**
**జిల్లాలో ఎక్కడ చూసినా అక్రమ సిట్టింగ్‌లే**

*భువనగిరి, ప్రభాతవార్త :*
రోజురోజు పల్లెల్లో కల్తీ మద్యం విక్రయాల జోరు పెరిగిపోతూనే ఉంది. నిరోధించాల్సి న ఆబ్కారీ శాఖ సైతం వైన్‌షాప్ యాజమానుల చేతిలో కీలుబొమ్మగా మారుతున్నందునే కల్తీ మద్యం పల్లెల్లో జోరుగా సాగుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వాస్తవంగా యాదాద్రి జిల్లాలో ఏ గ్రామంలో చూసినా బెల్ట్‌షాపుల దందా జోరుగా కొనసాగడంతో పాటు మద్యాన్ని కల్తీ చేస్తూ అమాయక ప్రజానీకానికి అంటగడుతున్నారు. ఒకవైపు ఎమ్మార్పీ రేట్లు అధిగమనించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్‌షాపుల

# రిజర్వేషన్‌ల ఖరారుకు కసరత్తు

మొదటి పేజి తరువాయి

కమిషనర్ ఆదేశించారు. ఓటర్ల ముసాయిదా జాబితాలో తప్పులు దొర్లితే సెప్టెంబర్ 13న గ్రామపంచాయతీ అధికారులు ప్రజల నుంచి రాత పూర్వకంగా ధరఖాస్తులను తీసుకోనున్నారు. మార్పులు, చేర్పులు అనంతరం సెప్టెంబర్ 21న ఓటర్ల తుది జాబితాలను ప్రచురించనున్నారు. మార్పులు చేర్పులకు సంబధించి ఉపయోగించాల్సిన ఫరాలను అందుబాటులో ఉంచాలరు. ఆయా తహసిల్దార్ కార్యాలయాలల్లో ఫారాలను తీసుకుని ధరఖాస్తులు చేసుకోవాలి ఉంటుంది. తుది జాబితాలను విడుదల చేసిన తరువాత అవసరం అనుకుంటే శాసనసభ నియోజకవర్గ ఓటర్ల రిజిస్ట్రేషన్ అధికారికి ధరఖాస్తు చేసుకుంటే మార్పులు చేర్పులతో అనుబంధ జాబితాలను విడుదల చేస్తారు. అందుకు అనుగుణంగా గ్రమాపంచాయతీ ఓటర్ల జాబితాలను మార్పులు, చేర్పులు చేయనున్నారు. ఇక హోటల్ జాబితాల తయారీ వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు సిబ్బంది వివరాల సేకరణ రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల నియామకం వారికి శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నారు. రాష్ట్ర వ్యాప్తగా ఒకే సారి గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడం కష్టకావడంతో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ రూపొందిస్తుంది. ఈమేరకు ఆయా జిల్లాల కలెక్టర్‌లకు ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ఎన్నికల సంఘం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ రూపొందించిన గ్రీవెన్స్ మాడ్యూలను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఎన్నికల నిర్వహణలు అవతవకలు చోటుచేసుకున్న, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన మాడ్యుల్ ద్వారా ప్రజలు ఫిర్యాదు చేసుకోవచ్చు. ఫిర్యా దులను రహస్యంగా ఉంచుతారు. కలెక్టర్‌లు ఫిర్యాదులను విచారించి చర్యలు తీసుకుంటారు. గ్రామపంచాయతీల ఎన్నికల సందర్భంగా ఖాళీగా ఉన్న సదరు పోస్టుల భర్తీ ఎంతగానో అవసరం. ఈ క్రమంలో సాధ్యమైనంత తొందరలో భర్తీ చేయనున్నారు. ఇదిలా ఉండగా స్థానిక సంస్థల ఎన్నికలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను కల్పించాలని బీసీ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామంటున్నారు. బీసీలకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో పదవులు దక్కాలంటే రిజర్వేషన్‌లు అమలు చేయాలని కోరుతున్నారు. అమలవుతుందా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ముందుకు రావడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంటుంది. పార్టీలకు అతీతంగా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో గ్రామాల్లో పట్టు సాధించేందుకు పలువురు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 475, నల్గొండ జిల్లాలో 844, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా ఈ నెలలో సూర్యాపేట జిల్లాలో అదనంగా 11 గ్రామ పంచాయతీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అదేవిధంగా యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాలోక ఊడా కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త గ్రాపంచాయతీల కూడా ఈ సారి ఎన్నికలు నిర్వహించనున్నారు. కొత్త గ్రామపంచాయతీలో కొందరు సర్పంచ్, వార్డు సభ్యుల పదవులు దక్కే అవకాశం ఉంది. గ్రామాల్లో ఇక పొలిటికల్ హీట్ రోజురోజుకు పెరగనుంది. గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీ తదతర ఎన్నికలను నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఆగని కల్తీ మద్యం విక్రయాల జోరు

మొదటి పేజి తరువాయి

నిర్వహణను ప్రోత్సహించడంతో పాటు ముక్కుపిండి మద్యం ప్రియుల నుంచి అందిన కాడికి దోచుకుంటున్నారు. యాదాద్రి జిల్లా పరిధిలోని మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్‌షాపుల్లో కళ్ళెం వేయడంతో పాటు కల్తీ మద్యం అమ్మకాలపై ఉక్కుపాదం మోపాలని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎక్సైజ్ అధికారులను ఆదేశించడంతో రాష్ట్రంలోనే బెల్ట్‌షాపులు లేని నియోజకవర్గంగా ఏదైనా ఉందంటే అది మునుగోడు నియోజకవర్గమని చెప్పవచ్చు. ఇక్కడి ప్రజానీకం ప్రశాంత వాతావరణంలో జీవనం గడపడంతో పాటు సంపూర్ణమైన ఆరోగ్యతో ముందుకు సాగుతున్నారు. అదేవిధంగా వలిగొండ మండలంలోని ఒక పుణ్యక్షేత్ర సమీపంలో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు నిర్వహించడంతో పాటు ఏది కల్తీ మందునో, ఏది అసమలు మందో గుర్తు పట్టకుండా మద్యం సీసాల మూతల తీసి ఇతర మద్యాన్ని నింపుతూ రెండు చేతులా మద్యం ప్రియులను నిలువున దోచుకుంటున్నారన్న ఆరోపణలు మూట గట్టుకోకతప్పడం లేదు. ఏ పల్లెల్లో చూసినా పేరుగాంచిన మద్యం బ్రాండ్లను కల్తీ చేయడంతో పాటు ఎమ్మార్పీ రేట్లను అధిగమిస్తూ విచ్చలవిడిగా గల్లీకో దుకాణాలను ఏర్పాటు చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కాగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని రాజాపేట మండలంలో ఎమ్మార్పీ రేట్లు అధిగమించడంతో పాటు ఏకంగా బెల్టషాపులను ప్రోత్సహిస్తూ అనాధికారికంగా సిట్టింగ్ షాపులు కొనసాగుతూనే ఉన్నాయి. జిల్లాలో కొన్ని మండలాల్లోని వైన్ షాపు నిర్వహకులు సిండికేట్‌గా మారి ఎమ్మార్పీ రేట్లు అధిగమిస్తూ బెల్ట్ షాపులకు మద్యాన్ని అంటగడుతున్న సంఘటన సైతం లేకపోలేదు. అడ్డగూడూరు మండలంలో ఎమ్మార్పీ రేట్లు అధిమించడంతో పాటు బెల్ట్‌షాపులను రోజురోజుకు ప్రోత్సహిస్తుండడంతో ఈ మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో శాంతతి భద్రతలకు విఘాతం సమస్యలు తరుచూ తలెత్తుతున్నట్లు తెలుస్తుంది. అదే మోత్కూరు, ఆలేరు, రామన్నపేట, భువనగిరి, యాదగిరిగుట్ట మండలాల పరిధిలోని కొన్ని హోటల్స్, దాబాల్లో అనధికారిక బార్లను తలపిస్తున్న తరహాలో మద్య విక్రయాలు కొనసాగుతున్నారు. లక్షల రూపాయలను ప్రభుత్వానికి చెల్లించి పర్మిట్ రూములు తీసుకుని రెస్టారెంట్ బార్లను కొంతమంది నిర్వహిస్తుంటే మరికొంతమంది వైన్‌షాపులు యజమానుల నిర్వహకుల కన్నుసన్నల్లో అనధికారిక సిట్టింగ్ రూములను ఏర్పాటు చేసుకుని దర్జాగా తమ వ్యాపారాలను కొనసాగిస్తున్న అటువైపు కన్నెత్తి చూసే దిక్కుమొక్కు లేదు. లైసెన్స్ పొంది బార్ అండ్ రెస్టారెంట్‌లను నడిపిస్తున్న వ్యాపారస్తుల తరహాలోనే అనధికారిక సిట్టింగ్‌లను నిర్వహిస్తున్న వ్యాపారస్తులు అడిగిన కాడికి అబ్కారీ శాఖలోని కొంతమంది అధికారులకు మామూళ్ళు ముట్టజెపుతూ అటు ప్రభుత్వానికి చెందాల్సిన ఆదాయానికి గండి కొట్టడంతో పాటు కల్తీ మద్యం విక్రయాలను జోరుగా కొనసాగిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కూడా చేస్తున్న బెల్ట్‌షాపులు నిరోధించేందుకు దాడులు చేయడానికి అడపాదడపాగా గ్రామాల వైపు వచ్చి బెల్ట్‌షాపుల్లోని మద్యాన్ని తీసుకెళ్తే 24 గంటలు గడవకముందే బెల్ట్‌షాపు నిర్వహకులను ఎక్సైజ్ శాఖ అధికారుల వద్దకు పిలిపించుకుని దగ్గరుండి వైన్‌షాపు నిర్వహకులు తెచ్చిన మద్యాన్ని తిరిగి వారి చేతుల్లో పెట్టిస్తున్నారంటే జిల్లాలో కొంతమంది వైన్‌షాపు నిర్వహకులు పెత్తనం ఎలా చెలామణి అవుతుందో స్పష్టం అవుతుంది. ఇదిలా ఉండగా జిల్లాలో ఇప్పటి వరకు కొన్ని మండలాల పరిధిలోని గ్రామాల్లో ఇతర ప్రాంతాలను తెచ్చి గుడుంబాను అమ్ముతున్నట్లు సమాచారం. నిత్యం ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కల్తీ మద్యం విక్రయాలు కొరడా జల్పించాలన్సిన ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులే బెల్ట్‌షాపు నిర్వహకులకు సమాచారం చేరేలా సదరు మండలాల పరిధిలో వైన్‌షాపులు నిర్వహిస్తున్న యజమానులకు సమాచారాలు ఇచ్చి దాడులు చేస్తుండడం పట్ల అనేక అనుమానాలు భావిస్తున్నాయి. ఇచ్చే మామూళ్ళు నెలవారీగా ఇస్తుంటే తిరిగి బెల్ట్‌షాపులపై ఎలా దాడులు చేస్తారంటూ కొంతమంది వైన్‌షాపు నిర్వహకులు ఎక్సైజ్ శాఖ అధికారులను ఎదురు ప్రశ్నిస్తే పత్రికల్లో వార్త కథనాలు వస్తున్నాయని, తమ శాఖ ఉన్నతాధికారులు ఒత్తిళ్ళు తాళలేక తాము దాడులు చేయాల్సి వస్తుందని, ఎక్సైజ్ శాఖలో పనిచేసే కొంతమంది సిబ్బంది వైన్‌షాపు నిర్వహకులతో ఎటువంటిమనస్పర్థలు తలెత్తకుండా రాజీ కుదుర్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతిబింబం బోనాలు

*చిట్యాల రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త*

తెలంగాన సంస్కృతి సాంప్రదాయానికి ప్రతిబింబం బోనాల పండుగ అని ప్రిన్సిపల్ వలిగొండ శంకర్ , కరెస్పాండెంట్ అరూరి రాజు అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో శ్రావణ మాసం బోనాల సందర్భంగా శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినులు తెలంగాణ సాంప్రదాయ దుస్తులు ధరించి బోనం ఎత్తుకుని పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థులు పోతురాజు వేషధారణతో విన్యాసాలను చేశారు. పాఠశాల చిన్నారుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో జానపద గేయాలకు విద్యార్థులు నత్యాలు చేసి బోనాల పండుగ సందడి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు స్వరూప, సంగీత, సుజాత, స్రవంతి, మాధవి, ప్రవళిక, ఇందిరా, సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ కార్యాలయం, ముఖ్యమైన కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉన్న నేపధ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు ముఖ్యమైన కార్యాలయాలలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాలకు సంబంధించి అత్యవసర సమాచారం, సహాయం కోసం ప్రజలు ఈ కంట్రోల్ రూమ్‌లలో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

1. జిల్లా కలెక్టర్ కార్యాలయం కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 18004251442
2. ట్రాన్స్‌కో నల్గొండ సర్కిల్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9440813326
3. నల్గొండ డివిజన్ ట్రాన్స్‌కో కంట్రోల్ రూమ్ నెంబర్ 9542451160
4. మిర్యాలగూడ ట్రాన్స్‌కో కంట్రోల్ రూమ్ నెంబర్ 9493951399
5. దేవరకొండ ట్రాన్స్‌కో కంట్రోల్ రూమ్ నెంబర్ 9440203717
6. నీటిపారుదల శాఖకు సంబంధించిన నల్గొండ కంట్రోల్ రూమ్ నెంబర్ 9989997950
7. నాగార్జునసాగర్ హిల్ కాలనీ డివిజన్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8465080694
8. జివి గూడెం కంట్రోల్ రూమ్ నెంబర్ 9948042977
9. మాల్ డివిజన్‌కు సంబంధించిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9912534475
10. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9059834706

ప్రజలు వర్షం కారణంగా ఇబ్బందులకు గురైన లేదా ఏదైనా అత్యవసర సమాచారాన్ని తెలియజేసేందుకు సంబంధించి పైన పేర్కొన్న కంట్రోల్ రూమ్ నెంబర్లకు ఫోన్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## హాలియా మున్సిపాలిటీ నూతన కమీషనర్‌గా రామదుర్గారెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 31:*



హాలియా మున్సిపాలిటీ నూతన కమీషనర్‌గా ఎమ్.రామదుర్గారెడ్డి శనివారం నూతనంగా బ్టాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన మున్సిపాలిటీ కమీషనర్ ఎమ్‌డీ మున్వర్‌అలీ చండూర్ మున్సిపాలిటీకి బదిలీ కాగా సూర్యాపేట జిల్లా కొండాతిరుమలగిరి మున్సిపాలిటీ నుంచి రామదుర్గారెడ్డి హాలియా మున్సి పాలిటీకి బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా మున్సిపాల్ సిబ్బంది, కౌన్సిలర్లు రామదుర్గారెడ్డికి స్వాగతం పలికారు.

## శౌర్య యాత్ర కరపత్రాల ఆవిష్కరణ

*చిట్యాల రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త*

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబర్ 3న గుండ్రాంపల్లిలో శౌర్య యాత్రను ప్రారంభించనున్నట్లు సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్‌లు పేర్కొన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద శనివారం శౌర్య యాత్రకు సంబంధించిన కరపత్రాలనను వారు విడుదల చేసి మాట్లాడారు. నిజాం నిరంకుశ దాడులు, రజాకార్ల దోపిడి, అకృత్యాలు, నెహ్రూ సైన్యాల అరాచకాలకు ఎదురొడ్డి పోరాడి సజీవ సాక్ష్యంగా నిలిచింది గుండ్రాంలప్లి అని కొనియాడారు. సెప్టెంబర్ 3న సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించినున్న శౌర్య యాత్రకు తమ పార్టీ రాష్ట కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులతో ప్రదర్శనలు, ఉద్యమ పల్లెల్ని, యోధులను స్మరించుకుంటూ ఆటపాటల్లో వారి ఆశయాలని, నెమరవేసుకుని, రేపటి దిశగా నడిచేందుకు, నడిపించేందుకు శౌర్య యాత్రకు స్వాగతం పలకాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు కత్తుల లింగస్వామి, ఎండి జహంగీర్, జోగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులను ఆదుకోవాలి

చౌటుప్పల్, ఆగస్టు 31 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మున్సిపాలిటీలో నుంచి వెళ్తున్న ట్రిపుల్ ఆర్ రోడ్డు బాధితులకు మార్కెట్‌కు అనుగుణంగా పరిహారం అందించి ఆదుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు కోరారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరిగిన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న బాధితులను ఆదుకోవాలని తీర్మాణం చేసినట్లు తెలిపారు. ట్రిపుల్ ఆర్‌లో ప్లాట్లు, విలువైన భుములు కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం ఇచ్చే పరిహారం ఏమాత్రం సరిపోదన్నారు. రోడ్డుతో పట్టణం రెండుగా విడిపోయే ప్రమాదం ఉందని, ఔటర్‌కు 40 కిలో మీటర్ల ప్రాతిపాధికన కాకుండా కేవలం 20 కిలో మీటర్ల మేర విస్తరణ చేపట్టినట్లుగా ఉందని, దాన్ని సరి చేయాలన్నారు. ఈ మేరకు సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాణం చేశామని, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ద్వారా ప్రభుత్వానికి విన్నవించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ బెడ్‌లు పెంచే విధంగా వసతి కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 12వ వార్డులోని గాంధీ పార్కును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని కోరుతూ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ మున్సిపల్ చైర్మన్‌కు విన్నవించారు. ఈ సమావేశం



లో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, బొడిగె అరుణ బాలకృష్ణగౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీష పరమేష్, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, గోపగోని లక్ష్మణ్ గౌడ్, కాంకెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, ఎండి.బాబా షరీఫ్ తదితరులున్నారు.

# బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

చౌటుప్పల్, ఆగస్టు 31 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మండలంలో అక్రమంగా మద్యంను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ హెచ్చరించారు. నమ్మదగిన సమాచారం మేరకు శనివారం మండలంలోని లింగోజిగూడెంలో పోలెపల్లి భాస్కర్ కిరాణా షాపులో తనిఖీలు నిర్వహించగా అందులో అక్రమంగా నిల్వ చేసిన 12 బీర్లు, ఒక కాటన్ ఆఫ్ బాటిల్స్, రాయల్ స్టాగ్ 2, మొత్తం 10 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నారు. అంకిరెడ్డిగూడెం గ్రామాల్లో వల్లందాసు వెంకటేశం హోటల్‌లో అక్రమంగా నిల్వ చేసిన 11 బీరు బాటిల్స్‌తో కలిసి మొత్తం 7.6 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో పూర్తి స్థాయిలో బెల్టు షాపుల నిషేధం ఉన్నందున అక్రమంగా మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తే తమకు సమాచారం అందించాలన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికే మోటె ఆదర్శ ప్రాయుడు : మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్



చౌటుప్పల్, ఆగస్టు 31 (ప్రభాతవార్త)

ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి మోటె సత్తయ్య అని మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. గత 41 సం.రాలుగా ఉపాధ్యాయ వృత్తిలో వివిధ హోదాల్లో పనిచేసి శుక్రవారం తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో (తెలుగు) స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన మోటె సత్తయ్యను శనివారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో, నిబద్ధత కలిగిన ఉపాధ్యాయునిగా, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షునిగా నిత్యం ఈ ప్రాంత ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, పాఠశాల జిహెచ్‌ఎం భార్గవి, పిఆర్‌టియు ప్రతికా సంపాదకులు ఇన్నారెడ్డి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు జాలిగం రాంమోహన్‌రావు, నల్లగొండ జిల్లా పిఆర్‌టియు అధ్యక్షులు కె.నర్సింహా రెడ్డి, కృష్ణమూర్తి, సురేందర్‌రెడ్డి, చలపతిరెడ్డి, విజయానంద్, అమరేందర్‌రెడ్డి, పిఆర్‌టియు నాయకులు కెఆర్.మాధవరెడ్డి, అయాజ్ సోమ్లా, వెంకటేశం, బిక్కు, డివి.రావు, ఎవి.లింగయ్య, సరళ, రమాదేవి, యాదయ్య, ప్రతిమా, పద్మావతి, మంగ తదితరులున్నారు.

# ప్రజలు వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

చిట్యాల, ఆగస్టు 31,(ప్రభాతవార్త)



భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిట్యాల మున్సిపల్ కమిషనర్ వీరేందర్ సూచించారు. శనివారం అధికారులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ రానున్న మూడు రోజులు భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తం గా ఉండాలని కోరారు. శిథిలావస్థలో ఉన్నటువంటి ఇండ్లను గుర్తించి అటువంటి ఇండ్లలో ఉన్నటువంటి ప్రజలను వేరే చోటికి తరలించాలని అధికారులను ఆదేశించారు. మురికి కాలువలు నిండి బయటకు ప్రవహించకుండా తగుచర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ స్తంభాలను తాకవద్దని, అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని కోరారు. భారీవర్షాల నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని ఏదైనా సమస్యలు ఉంటే 9908518175 కంట్రోల్‌రూమ్ నెంబర్ కి కాల్ చేయాలని కోరారు.

# గణేష్ యూత్ కమిటీ సభ్యులకు ఎస్ఐ సూచనలు

నాగార్జునసాగర్ 31 (ప్రభాతవార్త)

గణేష్ నవరాత్రులు సమీపిస్తున్న వేళ విజయపురి టౌన్ పరిసర ప్రాంతాలలో నిర్వహిస్తున్న గణేష్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు ముందుగా విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని స్థానిక ఎస్ఐ సంపత్‌గౌడ్ తెలిపారు. శనివారం విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్ మాట్లాడుతూ త్వరలోనే గణేష్ నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తున్న వేళ ఆర్గనైజర్స్ ముందుగా స్థానిక విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. గణేష్ ఆర్గనైజర్లు ఆన్‌లైన్‌లో ముందుగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రతి గణేష్ మండపాల వద్ద



తీసుకోవాల్సిన జాగ్రత్తలు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసు కోవాలి, రాత్రిపూట మండపాల వద్ద లౌడ్ స్పీకర్లు డిజెలు పెట్టి ఇతరులను ఇబ్బంది పెట్టకూడదు. విద్యుత్ అధికారులను సంప్రదించి విద్యుత్‌ను వినియోగించుకోవాలి, మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి, ఊరేగింపు సమయంలో ఖచ్చితంగా పోలీస్ వారి సూచనలు తప్పకుండా పాటించాలని అన్నారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని స్థానిక ఎస్ఐ సంపత్‌గౌడ్ తెలిపారు.

# వర్షకాలం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ ముత్యాల రాంమూర్తి

కొండమల్లేపల్లి, ఆగస్టు 31 (ప్రభాతవార్త):



ఎడతెరిపిలేని భారీ వర్షాలు కురుస్తున్నందున్న ఇంకా మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున వర్షకాలం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ముత్యాల రాంమూర్తి తెలిపారు. కొండమల్లేపల్లి సర్కిల్ పరిధిలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమయంలో జాగ్రత్త వహించాలన్నారు. ముఖ్యంగా వాహనదారులు, రైతులు ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. విద్యుత్ స్తంభాలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ ముట్టుకోకుండా, అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్న పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలిపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు, నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాతే సాహసం చేయరాదన్నారు. పాత పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని, బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు 100కు కాల్ చేస్తే ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎదరు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# నందికొండ మున్సిపాలిటీలో సభ్యత్వ నమోదు

నాగార్జునసాగర్ 31 ప్రభాతవార్త



నందికొండ మున్సిపాలిటీ బిజెపి టౌన్ అధ్యక్షులు గణేష్ తంగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి సభ్యత్వ కార్యశాల సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గిరిజన మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ బాలాజీ నాయక్ పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ బిజెపి నాయకులందరు బిజెపి సభ్యత్వాలను సమిష్టి కృషితో అధిక సంఖ్యలో ప్రతి బూత్‌లో 200 లకు పైగా సభ్యత్వాలను నమోదు చేసి నల్లగొండ జిల్లాలో నందికొండ మున్సిపాలిటీని మొదటిస్థానంలో నిలపాలని తద్వారా రానున్న స్థానిక ఎన్నికల్లో అధిక స్థానాలను ఎంపిటిసి, జడ్పిటిసి, వార్డుమెంబర్లుగా గెలిపించు కునేందుకు అవకాశాలు ఉంటాయని దశ దిశ నిర్దేశించారు. ఈ సమావేశంలో ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు కంచెర్ల వెంకటేశ్వర్లు, బిజెపి ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము రాందాస్, బిజెపి టౌన్ ప్రధాన కార్యదర్శి ఎర్రబోయిన రాజు, బిజెపి టౌన్ ఉపాధ్యక్షులు వావనగిరి జయమ్మ, బందారు విజయ్, బూత్ అధ్యక్షులు కిన్నెర రమణమ్మ, తిల్లాపురం ప్రేమారెడ్డి, సుమ తంగరాజు, కొమ్ము ఎల్లయ్య, దండు మహేష్, ఆత్మకూరు రమణయ్య, నాగరాజు, విక్రమ్‌నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ బసవయ్య సేవలు అభినందనీయం: ఎస్.ఐ. సతీష్‌రెడ్డి

హాలియా, (ప్రభాతవార్త). ఆగస్టు 31:



గత 32 సంవత్సరాలుగా హాలియా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ బసవయ్య సేవలు అభినందనీయమని హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి అన్నారు శనివారం బసవయ్య పదవి విరమణ సందర్భంగా బసవయ్య దంపతులను హాలియా పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బసవయ్య దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ బసవయ్య గత 32 సంవత్సరాలుగా హాలియా పోలీస్ స్టేషన్‌లో చేసిన పలు సేవలను కొనియాడారు. అనంతరం పోలీస్ వాహనంలో బసవయ్య దంపతులను ఇంటికి పంపించారు. కార్యక్రమంలో సిబ్బంది గౌసింగ్, శ్రీనివాసులు, గోవింద రాజు, శ్రవణ్,శేఖర్,కోటయ్య,వసంతకుమార్ పాల్గొన్నారు.

# సత్తయ్య మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త



మండలంలోని అక్కెనపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాసు చంద్రశేఖర్ తండ్రి మాదాసు సత్తయ్య ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం గ్రామంలో నిర్వహించిన ఆయన దశదిన కర్మ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ హాజరయి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అన్నదానం - మహాదానం

కోదాడ, ప్రభాతవార్త :



అన్ని దానాల కన్నా అవదాన్నం మిన్న అని చాటిన పెద్దల స్ఫూర్తితో అన్నదానాలు నిర్వహించడం మంచి సాంప్రదాయమని శుభకార్యాలకు అన్న దానాలు నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని శ్రీరంగాపురంలో నాభిశిల ప్రతిష్ట మహోత్సవం జరిగే ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా నాభిశిల ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం మున్సిపల్ కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్‌తో కలిసి నాభిశిల గ్రామంలోని దేవతామూర్తులకు పూజా కార్య క్రమాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. గ్రామదేవతల రక్షణలో కోదాడ పట్టణంలో సుభిక్షంగా ఆరోగ్యప్రదంగా ఉండాలని కోరారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్, కందుల వెంకట నర్సయ్య, హరికృష్ణరెడ్డి, చిత్తలూరు శివయ్య, వెంకన్న, రజిని,పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగబలోపేతంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

కోదాడ, ప్రభాతవార్త ::



ప్రభుత్వ విద్యారంగ బలోపేతంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పూర్ణచందర్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 35 సంవత్సరాలుగా పూర్ణచందర్‌రావు ఉపాధ్యా యునిగా అంకితభావంతో క్రమశిక్షణతో వృత్తి ధర్మాన్ని నెరవేర్చారని ఉపాధ్యాయ వృత్తితో పాటు ఎక్కడ పనిచేసిన ఆ పాఠశాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశారని, ఈ సందర్భగా వారి సేవలను కొని యాడారు. అనంతరం వారి దంపతులను శాలువా, మెమోంటో పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యా యులు కృష్ణయ్య, వీరారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కే.రామిరెడ్డి, నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, రాజారాం, శ్రీనివాస్, బోసు, భిక్షం, ప్రతాప్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఈ.శ్రీనివాస్‌రెడ్డి, మీనాక్షి, లింగయ్య, పద్మావతి, రామకృష్ణ, పాండురంగాచారి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రిడ్జిలను పరిశీలించిన అధికారులు

నడిగూడెం ఆగస్టు 31 ప్రభాతవార్త:



మండలంలోని రత్నవరం గ్రామంలో ప్రధాన రహదారిపై ఉన్నలో లెవెల్ బ్రిడ్జిని శనివారం ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎస్సై అజయ్ కుమార్ పరిశీలించారు. భారీ వర్షాలతో బ్రిడ్జిపై రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టారు. వరద ప్రవాహానికి అలుగు పోసే అవకాశం ఉండడంతో పరిశీలన చేశారు. అదేవిధంగా చాకిరాల వద్ద బ్రిడ్జిని కూడా పరిశీలించి గ్రామస్తులకు ముందు జాగ్రత్తగా హెచ్చరికలు జారీ చేశారు. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. అత్యవసర సమాచారాన్ని కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని ఎంపీడీవో ఇమామ్ కోరారు.

# ఎడతెరపు లేని వర్షంతో స్తంభించిన జనజీవనం

నడిగూడెం, ఆగస్టు 31, ప్రభాతవార్త:



ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో జనజీవనం స్తంభించి పోయింది. మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. విద్యార్థులు పాఠశాలలకు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ఉద్యోగులు కూడా ఇబ్బంది పడ్డారు. తుఫాన్ ర్భావంతో ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో వీధులన్నీ జలమయమయ్యాయి. రహదారులపై వరద నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. మట్టి రహదారులన్నీ బురదమయంగా మారాయి. పాదాచారులు సైతం నడిచి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. గుంటల్లో మోకాళ్ల లోతు నీరు చేరింది. భారీ వర్షంతో భూగర్భ నీటిమట్టం పెరిగింది. బోర్లు, బావుల్లో నీటిమట్టం పెరిగింది. వరద నీరు చెరువుల్లోకి చేరుతుంది. మండలంలోని వివిధ గ్రామాల్లో చెరువుల్లో నీటిమట్టం పెరిగింది. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, సిరిపురం, వల్లపురం, రత్నవరం, రామాపురం, తెల్లబెల్లి తదితర గ్రామాల్లో వీధులన్నీ జలమయమయ్యాయి. మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో ఇబ్బందులు తప్పవు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. విద్యుత్ స్తంభాలను తాకవద్దని, అవసరమైతే తప్ప బయటు వెళ్ళవద్దని అధికారులు సూచిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో మండలంలో అధికారులు అప్రమత్తమయ్యారు.

# వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నడిగూడెం, ఆగస్టు 31, ప్రభాతవార్త:



కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి ఆదేశానుసారం గత మూడు, నాలుగు రోజులుగా కోదాడ నియోజకవర్గం వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ జెడ్పిటీసీ బానాల కవిత నాగరాజు ప్రజలను కోరారు. ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు సమాచారం ఇవ్వాలని, తక్షణమే అధికారులు వారికి కావాల్సిన సహాయ చర్యలు తీసుకుంటారని తెలిపారు.

# కోదాడ పట్టణంలో భారీ వర్షం

-లోతట్టు ప్రాంతాలు జలమయం

-మున్సిపాలిటీలో కోట్ల విలువ చేసే రికార్డులు నీళ్ల పాలు

**కోదాడ ప్రభాతవార్త:** కోదాడ పట్టణాన్ని శనివారం వర్షం ముంచెత్తింది. గతంలో ఎన్నడూ లేని విధంగా కనీ విని ఎరుగని రీతిలో భారీ వర్షం కురిసింది. ఉదయం నుండే కొంత వర్షపాతం నమోదైనప్పటికీ మధ్యాహ్నం తరువాత మూడు గంటల పాటు గరిష్ట స్థాయిలో కురవడంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. భవాని నగర్, కట్టబజార్, శ్రీనివాస్ నగర్‌లోని పలు వీధులు జలమయమయ్యాయి. పాదచారులు సైతం నడిచేందుకు వీలు లేకుండా తయారయ్యాయి. ప్రధాన రహదారిపై భారీ స్థాయిలో నీరు నిల్వ ఉండిపోయింది. కోదాడ మున్సిపల్ కార్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగంలోకి రెండు అడుగుల మేర వర్షపు నీరు చేరింది. దీంతో కోట్లాది రూపాయల విలువ చేసే రికార్డులు, మున్సిపల్ పరిధిలోని కాంట్రాక్ట్ పనులకు సంబంధించిన ఎంబీలు, నిధులకు సంబంధించిన రికార్డులు తడిసి ముద్దయ్యాయి. దీనికి తోడు కార్యాలయంలో ఫాగింగ్ మిషన్లు, బీరువాలు, బీరువాలో ఉన్నటువంటి రికార్డులు సైతం తడిసి ముద్దయ్యాయి.





# కోదాడ వార్త



# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నడిగూడెం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరం పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ ప్రసన్న కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలలో నీరు నిల్వ ఉండి దోమలు పెరిగే అవకాశం ఉందని, కాబట్టి ఇంటి చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని అన్నారు. ఆహార కాలుష్యం, నీటి కాలుష్యం అయ్యే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని వర్షాకాలంలో తాగడం మంచిదని సూచించారు. గ్రామాలలో ప్రత్యేక జ్వర సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు, అవసరమైన సూచనలు అందించినట్లు తెలిపారు. ప్రత్యేకంగా ఐదు టీంలు ఏర్పాటు చేసినట్లు, టీంల ద్వారా సమీక్ష చేస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. వీరి వెంట గంగాభవాని, సుదర్శన్, కేజియా, శైలజ, విజయ్ కుమార్, కృష్ణమూర్తి, మంజుల, శైలజ, మంగ, రాధ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు చేసుకోవాలి

మునగాల ప్రభాతవార్త:



రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏవో రాజు అన్నారు. ఆకుపాముల క్లస్టర్ పరిధిలో నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధార్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు లేని వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈనెల 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి రుణమాఫీ వర్తింప చేసేలా చూస్తా మన్నారు. ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఈఓలు ఉషశ్రీ, భవాని, రమ్య, తేజ, నాగు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 30.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

మునగాల ప్రభాతవార్త:

మునగాల మండలంలో శనివారం వర్షపాతం 30.3 మిల్లీమీటర్లు నమోదు అయినట్లు డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలనారు. మండలంలో ఏలాంటి ప్రమాదాలు జరిగిన రెవెన్యూ శాఖ దృష్టికి తీసుకురావాలన్నారు. మండలంలోని తాడ్వాయి, గురప్ప వాగు పొంగుతున్నందున రాకపోకలు ఇబ్బందులు కాకుండా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. విద్యుత్ సమస్య రహదారఉల సమస్య ఉన్నట్లయితే దృష్టికి తీసుకువస్తే తక్షణంగా పరిష్కరించనున్నట్లు చెప్పారు.



## ఘనంగా శ్రావణమాసం చివరి శనివారం పూజలు

**-వైభవంగా శ్రీఅభయ ఆంజనేయస్వామి వార్షికోత్సవం**

*రఘునాథపల్లి, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*



శ్రావణమాసం చివరి శనివారం కావడంతో రఘునాథపల్లి మండలకేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తులు ప్రజలతో కిటకిటలాడింది. మహిళలు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అభయాంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేసి మూడుసంవత్సరాలు పూర్తికావడంతో ఆంజనేయస్వామి విగ్రహ దాత బచ్చు భులేశ్వరి చిరంజీవి గుప్త దంపతుల నేపథ్యంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు ఏర్పాటుచేశారు. ఆలయ ప్రాంగణంలో పూజారి పిండిప్రోలు శ్రీనివాస్‌శర్మ నేపథ్యంలో అత్యంత భక్తిశ్రద్దలతో ఆంజనేయస్వామికి అర్చన ఏర్పాటుచేశారు. భక్తులకు తీర్థప్రసాదం అందచేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్లరవి, చింతకింది కృష్ణమూర్తి, గ్రామ ప్రముఖ వ్యాపార వేత్తలు వేదకుమార్, బచ్చు శ్రీధర్ ప్రియాంక, బచ్చుశ్రీనివాస్, బెల్దె శ్రీనివాస్, గౌరిశంకర్, లగిశెట్టి లింగయ్య, పోకల పోషనాథం, కరుణాకర్, సంపత్, కోళ్లరాజు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వర ఆలయ ఈవోగా మోహన్‌బాబు

*పాలకుర్తి, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఇన్‌చార్జి ఈవోగా మోహన్‌బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం మోమన్‌బాబు శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఈవోగా విధుల్లో ఉన్నారు. ఇప్పటివరకు పాలకుర్తి ఆలయ ఇన్‌చార్జి ఈవోగా పనిచేసిన శ్రీకోదండరామస్వామి దేవాలయం నవాబుపేట ఈవో భాగం లక్ష్మీప్రసన్న సెలవుపై వెళ్లగా ఇన్‌చార్జి ఈవోగా మోహన్‌బాబు బాధ్యత స్వీకరించారు.

## ఉద్యోగికి పదవీ విరమణ సహజం

*బచ్చన్నపేట, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*



ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం అని కొడ్వ టూరు సిద్దేశ్వర స్వామి దేవస్థానం ఈవో చిందం వంశీ అన్నా రు. శనివా రం దేవస్థానం వద్ద జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వి.మధు దేవాలయంలో 34సంవత్సరాలుగా విధులు నిర్వహించి శనివారం పదవీ విరమణ కార్యక్రమం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఈవో వంశీ, ఆలయ ముఖ్య అర్చకులు ఓం నమఃశ్శివాయ, అర్చకులు మహాశివుడు, సంగమేశ్వర్, సదాశివుడు, దేవాలయ సిబ్బంది లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, రామచంద్రస్వామి, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ జీడికల్ కె.రాములు, శ్రీకోదండరామస్వామి దేవస్థానం నవాబుపేట జూనియర్ అసిస్టెంట్ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాలికల వసతిగృహ సంక్షేమ అధికారి కవిత సస్పెన్షన్

*జనగామ టౌన్, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*

షెడ్యూల్ద్ కులాల కళాశాల బాలికల వసతిగృహ సంక్షేమ అధికారి టి.కవితను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శనివారం సస్పెన్షన్ చేసినట్లు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనగామ పట్టణంలోని ధర్మకంచలోగల షెడ్యూల్ద్ కులాల కళాశాల బాలికల వసతి గృహాన్ని ఈనెల 13వ తేదీన ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించి తనిఖీలో సంబంధిత వసతి గృహంలో వంటగది, స్టోర్ రూమ్ బాత్‌రూంలు పరిశుభ్రంగా లేవని, వసతి గృహ సంక్షేమ అధికారి హాస్టల్ రిజిస్టర్లు సరిగా నిర్వహించలేదని, విద్యార్థినులకు అందించాల్సిన కాస్మోటిక్ చార్జీలు చెల్లించలేదని జిల్లా కలెక్టర్‌కు ప్రాథమిక నివేదిక అందించిన నేపథ్యంలో వసతిగృహ అధికారి కవితను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరపాలి

**-ఏసీపీ అంబటి నర్సయ్య**

*పాలకుర్తి, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని ఏసీపీ అంబటి నర్సయ్య కోరారు. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు శనివారం వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులతో పోలీస్‌స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశంను నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం లేకుండా పండుగను అందరూ సోదరభావంతో సామరస్యపూర్వకంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా ఎలాంటి అపోహలకు తావివ్వద్దని, ప్రజలకు తమస్థాయిలో అవగాహన కల్పించాలని శాంతి కమిటీ సభ్యులకు విజ్ఞప్తిచేశారు. ఇతర మతాల వారి మనోభావాలను దెబ్బతీసే పనులు చేయవద్దని, పండుగ సందర్భంగా సామాజిక మాధ్యమాలైన ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌తో సహ ఏదైనా సోషల్‌మీడియా ప్లాట్‌ఫారంలో అభ్యంతకరమైన పోస్ట్ షేర్ చేయబడితే వెంటనే సంబంధిత వ్యక్తి గురించి జనగామ పోలీసులకు గానీ, డయల్ 100కు కాల్‌చేసి చెప్పాలని, వచ్చే వదంతులపై గట్టి నిఘా ఉంచడంతోపాటు సంఘ వ్యతిరేకులు, అశాంతిని వ్యాప్తిచేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు. సమావేశంలో పాలకుర్తి, దేవరుప్పుల ఎస్ఐలు సాయిప్రసన్నకుమార్, సృజన్‌కుమార్, లింగారెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

*రఘునాథపల్లి, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*



ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని జనగామ ఆర్డీవో కొమురయ్య అన్నారు. రఘునాథపల్లి తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన పురం యుగంధర్ శనివారం పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డీవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగంలో ఉన్న ప్రతీ ఒక్కరికి బదిలీలు, పదవీ విరమణలు సహజమని, దీనికి బాధపడకుండా ఆస్వాదించాలన్నారు. పదవిలో ఉన్న సమయంలో ఉద్యోగంలో కలివిడిగా ఉంటూ అంకితభావంతో పనిచేస్తే ఎప్పుడూ ప్రజల మన్ననలు పొందుతారని, ఆ కోవకు చెందిన వ్యక్తి పురం యుగేంధర్ అని కొనియాడారు. అనంతరం తహసీల్దార్‌ను శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ డి.నరేష్‌యాదవ్, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మీ, మాజీ జడ్పీటీసీ రాంబాబు, మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, డీటీ విమల, ఆర్ఐలు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, నాయకులు మేకల నరేందర్, గవ్వాని నాగేశ్వర్‌రావు, లోనె(ఫవణ్‌కుమార్, చెంచు రమేష్, గొరిగె రవి, గాదె రమేష్, హుస్సేన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*దుగ్గొండి, ఆగస్టు 31, (ప్రభాతవార్త)*

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన సాంబయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాల గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు అనంతుల రమేష్‌గౌడ్ పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఎలా మృతిచెందారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మోకుదెబ్బ జిల్లా కార్యదర్శి మద్దెల సాంబయ్యగౌడ్, మండల అధ్యక్షుడు తడుక కొమురయ్యగౌడ్, యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు ఏరుకొండ కరుణాకర్‌గౌడ్, గుండెబోయిన సుధాకర్‌గౌడ్, ముత్యాల శ్రీనివాస్‌గౌడ్, దొమ్మాటి రాములు గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలతో ప్రతీ ఉద్యోగికి గుర్తింపు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఉత్తమ సేవలతో ప్రతీ ఉద్యోగికి గుర్తింపు ఉంటుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శనివారం అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా ప్రభుత్వ అధికారిగా ఉత్తమ సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ (తహసీల్దార్) పురం యుగంధర్ దంపతులను మెమెంటో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులుగా ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలను పొందుతూ తోటి సహోద్యోగులకు మార్గదర్శకులుగా గుర్తింపు పొందడం మధురానుభూతినిస్తాయని తెలియచేశారు. అనంతరం సన్మాన కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొని వారిని అభినందించారు. జనగామ ఆర్డీవో కొమురయ్య, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వర స్వామి వారకళ్యాణం

*చిల్పూరు, ఆగస్టు 31(ప్రభాతవార్త) :*



చిల్పూరు మండలకేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చా రణలతో అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణంను నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు కళ్యాణాన్ని చూసేందుకు గాను వివిధ గ్రామాలు, పట్టణాలనుంచి అధికసంఖ్యలో హాజరై కన్నులార వీక్షించారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు హన్మకొండ వాస్తవ్యులు బురుగు జ్యోతి-ఆదిత్య, అక్షిత కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్.మోహన్‌బాబు, కె.మోహన్, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

*పాలకుర్తి, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండల ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నందా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. పూజల అనంతరం బొమ్మెర గ్రామంలో మహాకవి పోతన సమాధిని సందర్శించారు.

# శ్రీపతి ల్యాబ్ పై అధికారులు చర్యలు తీసుకోవాలి



-బిఆర్ఎస్ మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు ఎండి వాజీద్

**చిట్యాల రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త** చిట్యాల మండలం గుండ్రాంపల్లిలోని వెటర్నరీ డ్రగ్స్ తయారుచేసే శ్రీపతి ల్యాబ్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు రెండో బ్లాక్‌లో రియాక్టర్ సమీపంలోని వాల్వ్ నుంచి రసాయనాలులీకై మండలు చెలరేగి విషవాయువులను వెదజల్లడంతో దట్టమైన పొగలు వ్యాపించడంతో గ్రామ ప్రజలు, రహదారి వెంట వెళుతున్న వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఇందుకు బాధ్యులైన వారిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మైనారిటీ విభాగం చిట్యాల మండల అధ్యక్షుడు ఎండి వాజీద్ డిమాండ్ చేశారు. పరిశ్రమల యజమానులు సరైన భద్రతా చర్యలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తరచూ ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా కంపెనీలు నడుపుకోవడానికి ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడంతో యాజమాన్యాలు కార్మికుల భద్రతను గాలికి వదిలేశాయన్నారు. ఈ పరిశ్రమ నిబంధనలను పాటించడం లేదని, గతంలో పలుమార్లు ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా విషవాయువులు వదులుతుండటంతో ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

-బిజెపి జిల్లా అధ్యక్షుడు డా॥నాగం వర్షిత్ రెడ్డి

**చిట్యాల రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త** బిజెపి నాయకులు, కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా అధ్యక్షుడు డా॥నాగం వర్షిత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిట్యాల మండలంలోని బొంగోనిచెర్వు గ్రామంలో నూతనంగా నిర్మించిన పార్టీ జెండా దిమ్మెను ఆయన ప్రారంభించి జెండా ఎగురవేసి మాట్లాడారు. స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించ దంతో పాటు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని కార్యకర్తలకు తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందరూ భాగస్వాములై ఎక్కువగా సభ్యత్వాలు చేయించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రూపాని లింగస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెల్డి రాఘవరెడ్డి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు అంశాల అనిల్, బూత్ అధ్యక్షుడు జమాండ్ల నరేందర్ రెడ్డి, సామిడి ప్రభాకర్ , వెలిమినేటి వెంకట్ రెడ్డి, జమాండ్ల యాదిరెడ్డి, యానాల నవీన్ రెడ్డి, బొబ్బల మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సహాయక చర్యలకు కంట్రోల్ రూం ఏర్పాటు చేశాం - ఎమ్మార్వో

*నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త*

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహశీల్దార్ ఎల్.వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ప్రజలకు వర్షాల కారణంగా ఏదైనా అత్యవసర సహాయక చర్యలను చేపట్టడానికి మండల యాంత్రాంగం సన్నద్ధంగా ఉందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. సహాయక చర్యలు అందించడానికి 24 గంటల అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. మండలంలోని ఏ గ్రామంలోనైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే సంప్రదించాల్సిన వివరాలను ఆయన వెల్లడించారు. ఉదయం 6 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు డి.శివకుమార్ జూనియర్ అసిస్టెంట్ సెల్ నెం. 9885172336, సాయంత్రం 6గం. నుండి ఉదయం 6గం. వరకు డి.కృష్ణ రికార్డు అసిస్టెంట్ సెల్ నెం. 9542832278 సంబర్లపై సంప్రదించాలని ఆయన తెలిపారు.

## బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా వెల్డి రాఘవరెడ్డి

*చిట్యాల రూరల్ ఆగస్టు 31 ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన వెల్డి రాఘవరెడ్డి భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు బొంగోనిచెర్వులో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డా॥నాగం వర్షిత్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వం లో ఇంటింటికి సంక్షేమ పథకాలు చేరుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు డా॥నాగం వర్షిత్ రెడ్డికి, నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మపేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

*చిట్యాల రూరల్ , ఆగస్టు 31 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు శ్రీలత, సునీత పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో అంగన్‌వాడీల ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి కోసంప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సిరెడ్డి, చంద్రకళ, వనజ, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ

*చిట్యాల రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త*



శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను ప్రజలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు అందంగా అలంకరించిన బోనం కుండలను నెత్తిన ఎత్తుకుని పూనకాలు ఊగుతూ , ప్రధాన వీధుల గుండా డప్పు చప్పుళ్ళతో ఊరేగింపు చేపట్టారు. ఆలయానికి చేరుకుని ప్రదక్షిణలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి, అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు.




## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*చండంపేట,31ఆగస్ట్,ప్రభాతవార్త:*



మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ యం.శ్రీనివాసులు కోరారు. వర్షం వల్ల ఎవరికైనాఏ ఇబ్బందైనా తలెత్తితే తహసీల్దార్ కార్యాలయం టోల్ ఫ్రీ నెంబర్ కె.రాము ,జూనియర్ అసిస్టెంట్ 8885441588ను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా శ్రీ మడివాల మాచిదేవుని బోనాలు

*చండూరు,31ఆగస్ట్,ప్రభాతవార్త:*



రజకుల కులదైవమైన శ్రీశ్రీశ్రీ మడివాల మాచిదేవుని 6వ వార్షికోత్సవం సందర్భంగా చండూరు మున్సిపల్ పట్టణంలో శనివారం అంగరంగ వైభవంగా బోనాలు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, వాయిద్యాలతో బోనాలతో బయలుదేరి ధూప దీప నైవేద్యంతో స్వామివారికి మహిళలు భక్తి శ్రద్దలతో బోనాలు ,నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ భూతరాజు దశరథ, నాగిళ్ల శంకర్, భూతరాజు దేవదాసు, సంగెపు మల్లేష్, భూతరాజు పాండు, బూతరాజు సూర్యం, అయితరాజు మల్లేష్, సంగెపు వెంకన్న, కృష్ణ, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ప్రజలు

*నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త*



శ్రావణ మాసం సందర్భంగా మండల కేంద్రంలోని గౌడకులస్థుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాటమయ్య ఉత్సవాలలో గ్రామంలోని గౌడకులస్తులు అంతా కలిసి ఒకేసారి డప్పు చప్పుళ్ళతో, ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుల సంఘం పెద్దలు ఉత్సవాలలో పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని తమ కులదైవాన్ని ప్రార్థించారు. మండలంలోని అన్ని వార్డులలోని ప్రజలు పాల్గొన్నారు.



# అత్యధిక సభ్యత్వాలను నమోదు చేయాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త
దేశంలో ప్రధాని మోదీ నేతృత్వంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి ప్రపంచం దృష్టినే భారతవైపుకు మరలు స్తుందని, అటువంటి నిబద్ధత కలిగిన పార్టీవైపుకే ప్రజలు మొగ్గు చూపు తున్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెళ్లి చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యశాల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రతి బూత్ స్థాయిలో 200ల సభ్యత్వాలు చేసి మండలంలో మొత్తం 15000 సభ్యత్వాలు అయ్యేట్లుగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమయ్యిందని, ఇచ్చిన హామీల మేరకు ఒక్క హామీ కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పజ్జూరి వెంకట్ రెడ్డి, రాష్ట్ర దళిత మోర్చా కార్యవర్గ సభ్యులు లింగాల వీరయ్య, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, జిల్లా



సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కర్ రావు, జిల్లా నాయకులు నడింపల్లి శ్రవణ్ కుమార్, సామ హర్షవర్ధన్ రెడ్డి, మండల నాయకులు అంతటి రవి, రూపాని సతీష్, జినుకల లింగస్వామి, పాలకూరి రమేష్, రాయగిరి శివ శంకర్, జాల లాలూ ప్రసాద్ యాదవ్, పుల్ల సందీప్, శివ, పానుగుల్ల శివ, దినేష్, కట్ట ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నకిరేకల్ 31 ప్రభాతవార్త
అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపినందుకు భారీ వర్షాల నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు అని తెలిపారు. గ్రామాలలో పాత ఇండ్లు, గుడిసెలు, శిథిలావస్థలో ఉండే నివాసాలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని గ్రామా లలో పెద్దలు తమ పిల్లలను వాగుల వద్దకు వెళ్లకుండా చూడాలని వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా



ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలని నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసరాల శుభ్రంగా ఉంచు కోండి గోరు వెచ్చని నీటిని తాగండి నిల్వ ఉంచిన నీటిని ఉపయోగించకండి అని తెలిపారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయ క్షేత్రంలో పనులకు వెళ్లినప్పుడు విష సర్పాలతో జాగ్రత్తగా ఉండాలని కాలనీలలో కరెంట్ స్తంభాలను తాకవద్దని తెలిపారు. అత్యవసర సమయంలో ఏదైనా సహాయం కోసం తనను గాని తన కార్యాలయ సిబ్బందిని సంప్రదించవచ్చని కోరారు.

# చెరువులను తలపిస్తున్న రోడ్లు

## కాంట్రాక్టర్ల తీరుపై సర్వత్రా అసహనం

**నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త** రోడ్డు విస్తరణ పనులలో భాగంగా చేస్తున్న మరమ్మత్తులలో భాగంగా పనులను పూర్తి చేయకుండా వదిలివేయడంతో కొద్దిపాటి వర్షాలకే పట్టణకేంద్రంలోని నల్లగొండ చౌరస్తా చెరువును తలపించింది.అటు హైదరాబాదు జాతీయ రహదారి, ఇటు అద్దంకి హైవే ఉండడంతో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతూ ఉండే రహదారిపై నీళ్ళు పోవడానికి ఎటూ మార్గం లేకుండా పనులను అసం పూర్తిగా వదిలివేయడంతో వర్షం నీరంతా రోడ్డుపైనే నిలిచి వాహదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి.నల్లగొండ చౌరస్తా వద్ద రోడ్డు సమాంతరం చేయకుండా వదలడంతో నీటి లోతు తెలియక నల్లగొండ వైపు వెళ్ళే వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానిక ప్రజలు భయభ్రాంతులతో ఉన్నారు.రోడ్డు పనులు పూర్తి చేయక ఎక్కడిక్కడ షెడ్లు వేసుకుని చిరువ్యాపారాలు వ్యాపారం చేస్తూ రోడ్లను జామ్ చేయడంతో



వాహనాల రాకపోకలకు కూడా స్థలేకుండా పోయిందని, అధికారులు కాంట్రాక్టర్లు వెంటనే స్పందించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, కనీసం మళ్ళీ వానలు కురిసే సరికి ఇటువంటి పరిస్థితులు ఎదురుకాకూడదని విజ్ఞప్తి చేశారు.మరమ్మత్తులు అసంపూర్తిగా వదిలివేయడంతో వ్యాపారస్థులు రోడ్డుపై వరకు షెడ్లు నిర్మించి తమ వ్యాపారాలను నిర్వహిస్తూ నీరు ఎటుపోకుండా చేస్తున్నారని, అధికారులు దీనిపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నకిరేకల్ 31 ప్రభాతవార్త
నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు చెందిన పబ్బతి జయమ్మ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఎమ్మెల్యే వేము వీరేశం ఆర్థికసాయం అందజేశారు.




# అవసరమైతే తప్ప బయటకు రాకండి

**నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త** వాయుగుండం కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.విద్యుత్ స్థంభాలు మరియు కరెండు తీగలు, మాన్‌హోల్స్ వంటి వాటిపై జాగ్రత్తగా ఉండాలని , ముఖ్యంగా గణేష్ మండప నిర్వాహ కులు మండపం ఏర్పాట్లు చేయునప్పుడు విద్యుత్ వైర్ల మరియు కర్రల పట్ల జాగ్రత్తగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని కోరారు.నీటి లోతు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ఎట్టి పరిస్థితుల్లో వెళ్లరాదని, ట్రైన్‌లో, హైవేపై వాహనాలు నడిపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని , ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే 100కి గానీ నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు గాను సమాచారం అందించాలని అన్నారు.

# జిల్లా ప్లీనరీని జయప్రదం చేయండి

నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త



జిల్లాలోని మిర్యాలగూడెంలో నందిపాడులో బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు సెప్టెంబర్ 2న ఉదయం నిర్వహించనున్న సిపిఎం జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పిలుపునిచ్చారు.శనివారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ శాఖా కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.రాష్ట్ర కార్యదర్శి కా॥తమ్మినేని వీరభద్రం, కార్యవర్గ సభ్యులు కా॥జూలకంటి రంగారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు.సమావేశంలో మాజీ వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి తదితరులు పాల్గొన్నారు.




# మంత్రిగారు మమ్మల్ని కూడా పట్టించుకోండి

## నైబాయికి రోడ్డు సౌకర్యం కల్పించాలి

## మౌళిక వసతులకొరకు ఎదురు చూస్తున్న ప్రజలు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త** ఎంతో మంది వ్యాపారులు, వ్యవసాయ దారులు , నాయకులు ఉన్నా, నిత్యం ప్రజాప్రతినిధులు వస్తున్నా తమ గ్రామాని న్ని మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆ గ్రామ ప్రజలు.మండల కేంద్రం నుండి 4 కిలోమీటర్ల దూరంలో గల మాధవయడవెల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని హామ్లెట్ గ్రామమమైన నైబాయి యడవెల్లి నుండి కిలోమీటరు లోపలికే ఉన్నా తమ గ్రామంలో ఎటువంటి వసతులు కూడా లేవని, ప్రభుత్వాలు మారుతున్నా తమ గ్రామ పరిస్థితి మారడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అన్ని గ్రామా లలో చిన్న చిన్న వీధులలో కూడా సిసి రోడ్లు ఉన్నా నిత్యం వాహనాల రాకపోకలతో బిజీగా ఉండే తమ గ్రామానికి మాత్రం రోడ్డు సౌకర్యం కూడా లేదని , ప్రభుత్వాలు మారుతున్నా పరిస్థితులు మారడం లేదని తమను ఏ ప్రభుత్వం కానీ నాయకులు కానీ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గతంలో తాను ఎంపీగా గెలిచిన తరువాత రోడ్డు మంజూరు చూయిస్తామని హామీ ఇచ్చినారు, కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు మన ప్రభుత్వమే వచ్చినందునా తమను పట్టించుకుని గ్రామానికి అవసరమైన మైలిక వసతులను కల్పించి తమ ఇబ్బందులను తీర్చి అభివృద్ధికి సహకరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మండల వ్యవసాయ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

నకిరేకల్ 31 ప్రభాతవార్త



రుణమాఫీ, కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ నకిరేకల్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రుణమాఫీ గ్రీవెన్స్ దరఖాస్తుల పరిశీలన మరియు రేషన్ కార్డు లేని వారికి కుటుంబ సభ్యుల నిర్ధారణ ఏ విధంగా జరుగుతుందో పరిశీలించడం జరిగింది. శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ ఆధార్‌లో ఒక విధంగా బ్యాంక్ అకౌంట్లకు మరొక విధంగా పేరు ఉంటే ఆయన రుణమాఫీ బ్యాంకు లకు వెళ్లి సరి చేసుకోమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఓ మహమ్మద్ జానిమియా, ఏఈఓలు లింగయ్య, ఇదాయతుల్లా, మోహిన్, బిటియం విక్రమ్, సందీప్‌కుమార్, రైతులు మధుకర్‌రెడ్డి, సత్తిరెడ్డి, రాచకొండ వెంకన్న, మహమ్మద్ శంషుద్దీన్, సలీం పాష తదితర రైతులు పాల్గొన్నారు.

# నాలుగో వార్డులో చెత్త తొలగింపు

నకిరేకల్ 31 ప్రభాతవార్త
నకిరేకల్ పట్టణం 4వ వార్డు విద్యానగర్‌లో వర్షపు వరద నీరు కాలనీలోని ఇళ్లల్లోకి రాకుండా డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన చెత్తను, కంప చెట్లను జెసిబి, మున్సిపల్ సిబ్బందితో తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్‌సెక్రెటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ చెత్తను తొలగించారు.



# భారీ వర్షాలు కురిసే వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**-ఎంపిడివో ఎల్.చంద్రమౌళి**



*పెద్దఅడిశర్లపల్లి,ఆగష్టు31,ప్రభాతవార్త:*

వాతావరణ శాఖ సూచనల మేరకు జిల్లాలోన్ని అన్ని మండలాల్లో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని మండలంలోని ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడివో ఎల్.చంద్రమౌళి శనివారం నాడు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశము ఉన్నందున మండలంలోని ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసర పరిస్థితులలో మాత్రమే ఇంటి నుండి బయటకు వెళ్ళాలని ఆయన అన్నారు, మత్స్యకారులు రెండు రోజులపాటు చెరువులు,కుంటలు,జలాశయాలలోనికి చేపల వేటకు వెళ్లవద్దు అన్ని ఆయన తెలిపారు,గ్రామాలలో శిధిలమైన భవనాలలో నివాసం ఉండకుండా సుర క్షితమైన ప్రాంతంలో నివాసం ఉండాలని, కరెంటు స్తంభాలకు,ట్రాన్స్ ఫార్మార్లకు ప్రజలు దూరంగా ఉండా లని ఆయన కోరారు, వర్షాల కారణంగా మండలంలో ఇబ్బందులు తలెత్తితే ఈ క్రింది ఫోన్ నెంబర్లు 9550604560, 9010 885089, 9553854618 లకు సంప్రదించ వలసినట్లుగా ఆయన తెలిపారు.

# బస్సుల్లో పురుష ప్రయాణికులు తగ్గుముఖం..?

**బెంబేలెత్తిస్తున్న ఆర్టీసీ ప్రయాణం**

**సొంత వాహనాలపై మగవారు మొగ్గు**

*నల్లగొండ 31 ప్రభాతవార్త*

ఆర్టీసి బస్సు ప్రయాణం బెంబేలెత్తిస్తుంది. బస్సుల్లో ప్రయాణించేందుకు పురుష ప్రయాణికులు వెనకడుగు వేస్తున్నారు. మహాలక్ష్మి పథకం రాకతో మహిళ ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ బస్సు లు మహిళలతో కళకళలాడుతున్నాయి. ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో బస్సుల్లో ప్రయాణం దాదాపు అసాధ్యంగా మారింది. దీంతో పురుష ప్రయా ణికుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ఒకప్పుడు బస్సుల్లో మూ డొంతుల మగ ప్రయాణికులతో కనిపించే రద్దీ ఇప్పుడు మహిళలతో నిండుగా పరుగులు తీస్తుంది. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడంతో ఆర్టీసీకి ఆదాయం పెరిగింది. కానీ ప్రభుత్వం రీయంబర్స్ రూపంలో చెల్లిస్తుండడంతో నగదు రూపంలో వచ్చే ఆదాయం భారీగా పడిపోయింది. దీంతో టికెట్ కొనుగోలు చేసి ప్రయాణించే మగ ప్రయాణికుల సంఖ్య పెంచుకునేందుకు ఆర్టీసి వినూత్న పందాలో ముందుకు వెళ్తుంది. ప్రతి డిపోలో రోజుకు రూ. లక్ష అదనపు ఆదాయమే లక్ష్యంగా కండక్టర్లు, డ్రైవర్లకు టార్గెట్ ఇచ్చింది. యజమాన్యం ఒత్తిడి కారణంగా అదనపు ఆర్జన కోసం కండక్టర్లు, డ్రైవర్లు రూ. లక్ష లక్ష్యంగా మగ ప్రయాణికుల వేటలో పడ్డారు. ప్రధాన బస్టాపుల్లో బస్సుల కోసం ఎదురు చూసే మగ ప్రయాణికులను బస్సెక్కండి ప్లీజ్ అంటూ ఆహ్వానించడం ఆసక్తికరమైన పరిణామం.

పురుష ప్రయాణికులు సొంత వాహనాల వినియోగం

మరోవైపు ఆర్టీసి అధికారుల అంచనాల మేరకు మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత పెరిగిన మహిళ ప్రయాణికుల రద్దీతో మగవారు సొంత వాహనాల వినియోగం వైపు మళ్లారు, ద్విచక్ర వాహనాల సంఖ్య ఇటీవల కాలంలో బాగా పెరిగింది. ఈ పరిణామాన్ని దృష్టిలో ఉంచుకోని పురుష ప్రయాణికుల సంఖ్యను పెంచుకునేందుకు ఆర్టీసి వినూత్న స్పెషల్ బస్సులు నడిపేందుకు సన్నాహాలు చేపట్టారు. కానీ దీనిపై వ్యతిరేకత రావడంతో ఈ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. సీట్లపై స్త్రీలకు మాత్రమే అని కనిపించే వాటి సంఖ్యను తగ్గించారు. పలు మార్గాల్లో ఆర్టీసి అధికారులు లగ్జరీ బస్సులను అందుబాటులోకి తెచ్చారు.

# ఆయుత్థాయ బౌద్ధ పర్యాటకుల్ని బుద్ధవనానికి రప్పించాలి

**బుద్ధవనం కన్సల్టెంట్ డా.ఈమని శివనాగిరెడ్డి స్థపతి**

*నాగార్జునసాగర్ 31 ప్రభాతవార్త*



థాయ్‌లాండ్ పూర్వ రాజధాని ఆయుత్థాయులోని బౌద్ధరామ శిథిలాలు ప్రపంచ బౌద్ధుల్ని ఆకట్టుకొంటున్నాయని నాగార్జునసాగర్‌లో పర్యాట కాభివృద్ధి సంస్థ నిర్మించిన బుద్ధవనం బుద్ధిస్ట్ ఎక్స్ పర్ట్ కన్సల్టెంట్ మరియు ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సిఈఓ డా.ఈమని శివనాగిరెడ్డి అన్నారు. బ్యాంకాక్‌లో జరిగిన ఫసిఫిక్ ఏసియా ట్రావెల్ అసోసియేషన్ 50వ సదస్సులో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా హాజరైన ఆయన స్థానిక బౌద్ధ పర్యాటక స్థావరాల సందర్శనలో భాగంగా శుక్రవారం నాడు ఆయుత్థాయలోని ప్రపంచ వారసత్వ స్థలంగా ప్రకటించబడిన వాట్ ప్రసిసంపేట్, వాట్, మహాతట్, విహాన్ ప్రయంగ్ ఖాన్, మహా పరినార్వణ బుద్ధ, వాట్ రచబురణ, వాట్ చైవత్థానారాం, బౌద్ధరామాల శిథిలాలు, శిల్పాలను సందర్శించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సియా రాజ్య రెండో రాజధానిగా చక్కటి పట్టణ ప్రణాళిక, అరుదైన నీటి సరఫరా వ్యవస్థ, సువిశాల రాజప్రసాదం, ఆకాశాన్నంటే శిఖరాలతో నున్న బౌద్ధ చైత్యాలయాలు, వందలాది శిథిల బౌద్ధ శిల్పాలు, ప్రార్థనా మందిరాలు స్థూపాలతో క్రీ.శ.1350లో స్థాపించబడిన ఆయుత్థాయ, క్రీ.శ.1767లో జరిగిన బర్మీయుల దాడిలో గత వైభవాన్ని కోల్పోయిందన్నారు. క్రీ.శ.17వ శతాబ్దిలో జపాన్, చైనా, ఇండియా, పర్షియా, ఐరోపా, వాస్తు శిల్పాల మేళవింపుతో రత్నకోశిని కళా సంస్కృతికి చిహ్నంగా ఒక సార్వజనీన నగరంగా గొప్ప బౌద్ధ కేంద్రంగా ఆయుత్థాయ గుర్తింపు పొందిందన్నారు. వాట్ మహాతబ్ బౌద్ధారామంలోని రావిచెట్టు కాండంలో ఇరుక్కుపోయిన బుద్ధుని తల శిల్పం, వాట్ ప్రసిసంపేట్‌లోని ముగ్గురు రాజుల ధాతువులపై నిర్మించిన మూడు పగోదాలు, బుద్ధుని 100 అడుగుల మహా పరినిర్మాణ శిల్పం ఇక్కడి ప్రత్యేకతలని, శిథిలాలైన, బుద్ధుని ధర్మ పరమణాలను వెదజల్లుతున్నాయని ఇక్కడి పర్యాటకులు బుద్ధవనం సందర్శించేలా చేయాలని శివనాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## జాతరలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక

**-ఎంపి రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్అర్**

*మిర్యాలగూడ, అగష్టు 31 ప్రభాతవార్త*



జాతరలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్అర్)లు అన్నారు. శనివారం మిర్యలగూడ నియోజక వర్గంలోని అడవిదేవులపల్లి మండలం బాలెంపల్లి, చిట్యాల గ్రామాల్లోజరిగిన శ్రీ అంజనేయస్వామి వారి తిరునాళ్ళ వేడుకల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అలయ కమిటి సభ్యులు వారికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకులు సైల్కాబ్‌నాయక్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్,మండల పార్టీ అధ్యక్షులు బాలునాయక్,, రాంమూర్తి, బండి నర్సింహ్మారావు,అంజి, నక్కా వెంకటేశ్వర్లు, కాశయ్య, బాబు, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ స్వామి అనుగ్రహ పొందాలి

**...దైవ చింతనతో మానసిక ప్రశాంతత**

**...ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి**

**...మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్**

*చందంపేట,31ఆగస్ట్,ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరూ సీతారామచంద్ర స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు , దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం నేరేడుగొమ్మ మండలం పెర్వల గ్రామంలో సీతారామ స్వామి దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజి పిఏసిఎస్ ఛైర్మన్ ముక్కమల్ల బల్లయ్య,మాజి వైస్ ఎంపిపి ఆరెకంటి ముత్యాలమ్మ రాములు, మాజి సర్పంచ్ బషీర్, పేర్వల వెంకటయ్య,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,తదితరులు ఉన్నారు.



# శిథిలావస్థలో పిఏపల్లి పశు వైద్యశాల భవనం

**-శ్లాబు పెచ్చులూడి పడుతున్న వైనం**

**-ప్రాణాలను అరచేతిలో పెట్టుకొన్ని మూగజీవలకు వైద్యసేవలు అందిస్తున్న సిబ్బంది**

**-చెట్ల క్రింద నిత్యం మూగజీవలకు వైద్యసేవలు చేస్తున్న పశువైద్యాధికారి**

**-నూతన భవనం నిర్మించి,వసతులు కల్పించాలని ప్రజలు,అధికారులు వినతి**

*పెద్దఅడిశర్లపల్లి,ఆగష్టు31,ప్రభాతవార్త:*



నల్లగొండ జిల్లా పిఏపల్లి మండల కేంద్రంలో సూమరుగా 40 ఏళ్ళ క్రితం నిర్మిం చిన పశువైద్యశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది,మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భవనం శ్లాబు పూర్తిగా దెబ్బతినడంతో పెచ్చులు ఊడిపడుతూ ప్రమాద భరితంగా మారింది,చిన్నపాటి వర్షానికే పైకప్పు పెచ్చులు ఊడు తుండడం,గదుల్లోకి వర్షపునీరు అధికంగా రావడం భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో బిక్కుబిక్కుమంటూ వైద్యులు ఇక్కడ విధులు నిర్వహించాలంటే భయాందోళనకు గురువుతున్నారు,గదులలో మందులను నిల్వ చేయాలన్న చాల ఇబ్బం దులుకు గురువు తున్నామని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు,పశువైద్యశాల చుట్టు పిచ్చి మొక్కలు అధికంగా ఉండడంతో నిత్యం పాములు, తేల్లు ఆసు పత్రిలోకి చేరడంతో ప్రాణా లను అరిచేతులో పెట్టుకొన్ని ఇక్కడ రైతులకు వైద్యసేవలు అందించడం జరుగుతుంది,ఆసుపత్రి లోపల డాక్టర్,సిబ్బంది కూర్చోని చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వచ్చిన రైతుల మూగజీవలకు వైద్యసేవలు అందించే పరిస్థితి ఇక్కడ లేకపోవడంతో ఆసుపత్రి ఆవరణంలోని చెట్ల క్రింద కూర్చోని వైద్యసేవలు చేయడం జరుగుతుందన్ని సిబ్బంది తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు, పశువైద్యశాల శిథిలావస్థకు చేరడంతో ఆసుపత్రిలో నెలకొన్న వివిధ సమస్యలతో అధికారులు,రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,పశువైద్యశాలకు నూతన భవనాన్ని నిర్మించి అన్ని రకాల మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని మండలంలోని రైతులు కోరుతున్నారు,






# భారీగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలి: ఎంపీడీవో రాంరెడ్డి

**కొండమల్లేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాలలో మౌలిక సమస్యలు రాకుండా చూసుకోవాలని ఎంపీడీవో రాంరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ య్యంలో గ్రామాలలో తండాలలో పురాతన మిద్దెలలో, పూరి గుడిసెలలో నివాసం ఉంటున్న వారిని గుర్తించి ప్రాంతాలకు తరలించాలని అదేవిధంగా గ్రామాలలో కరెంట్, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ సమస్యలు, రోడ్లు వీధుల వెంట వర్షపు నీరు రాకుండా పారిశుధ్య, కార్మికులతో శుభ్రం చేపించాలన్నారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా విదు యుత్ అధికారులతో అందుబాటులో ఉండాలన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు, గర్భిణీలు భారీ వర్షాలు కురుస్తున్నందున



సమస్యలు రాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. గ్రామాలలో ఏమైనా ముఖ్యమైన సమస్యలు ఉంటే ఉన్నత అధికారులకు తెలపాలని సూచించారు. వారితో పాటు ఈ కార య్రక్రమంలో ఎంపీవో సీవీఎన్‌రావు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అంజనేయస్వామి దుర్గమాత దేవాలయ రెండవ వార్షికోత్సవ వేడుకలు

**కొండమల్లేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



శ్రీ ఆంజనేయ స్వామి దుర్గమాత దేవాలయ రెండవ వార్షికోత ్సవ వేడుకలు శనివారం మండల కేంద్రంలోని దుర్గానగర్ కాలనీలో మాజీ జడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. పాల గణపతి శర్మ వేదపండితుల మంత్రోచ్ఛారణ, పూజల మధ్య గాయత్రి హోమం, ఆంజనేయ స్వామి అభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరర్భంగా పసునూరి యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ హిందువుల ముఖ్యమైన దేవుళ్లలో ఆంజనేయస్వామి ఒకరని కష్ట సమయాల్లో ఆపద్బాంధవుడిగా కోరిన కొర్కెలు తీర్చే హనుమంతుడిని ఇష్టంతో పూజిస్తారని అంజనేయస్వామిని పూజిస్తే బాధలు తొలగిపోతాయని కష్టాల నుంచి గట్టేక్కిస్తాడని భయాందోళలనలను తొలగిపోతాయని భక్తులు నమ్ముతారని తెలిపారు . ఆంజనేయ స్వామి దుర్గమాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కొండమల్లేపల్లి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు శ్రీ అంజనేయ స్వామి దుర్గమాత దేవాలయ రెండవ వార్షికోత్స వ శుభాకంక్షలు తెలిపారు. పూజ కార్యక్రమాలు అనంతరం పసునూరి యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహా అన్నదాన కార య్రక్రమానికి భక్తులు భారీగా పాల్గొన్నారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో పోలిశెట్టి శ్రీనివాస్, నారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వస్కుల తిరుపతయ్య, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, మాజీ వార్డు సభ్యులు కొడిదల వెంకటయ్య, తోటపల్లి కృష్ణ, వస్కుల శ్రీను, వస్కుల వెంకటేష్, దుర్గానగర్ కాలనీ వాసులతో పాటు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో మిని జాబ్ మేళా

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త**



జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో శనివారం నిర్వహించిన మిని జాబ్ మేళా విజయవంతంగా పూర్తయింది. ఈ జాబ్ మేళాలో మూడు ప్రముఖ కంపెనీలు హాజరు కాగా మొత్తం 35 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. వీరిలో 16 మంది ప్రాథమిక ఎంపిక కాగా సన్‌సాయ్ మరియు వెస్టీజ్ సంస్థలలో మొత్తం 14 మంది ఉద్యోగం సాధించారు. ఉద్యోగం పొందిన వారికి ఉపాధి కల్పన కార్యాలయం జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సామ మాధవరెడ్డి నియామకపత్రాలు అందజేశారు.

# సొంత ఖర్చులతో బోరు వేయించిన కోమటిరెడ్డి

**నల్లగొండ 31 ప్రభాతవార్త**



నల్లగొండ మండలం మేళ్ల దుప్పలపల్లి గ్రామంలో రాష్ట్ర, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన సొంత ఖర్చులతో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం బోర్ వేయించారు. మంత్రి ఇటీవల గ్రామానికి రాగా ప్రజలు నీటి సమస్యపై మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. దీంతో మంత్రి వెంటనే తన సొంత ఖర్చులతో బోర్ వేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు శనివారం బోర్ వేశారు. మాజీ ఎంపిపి మనిమద్దె సుమన్ కొబ్బరికాయ కొట్టగా బోరు ప్రారంభించారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మాజీ జడ్పీటిసి మాద యాదగిరి



**కట్టంగూర్,ఆగస్టు 31,ప్రభాతవార్త** గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కట్టంగూర్ మండల ప్రజలంతా అప్రమత్తండా ఉండాలని మాజీ జడ్పీటిసి మాద యాదగిరి సూచించారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని, మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున అత్యవసరమైతే తప్పబయటికి రావొద్దన్నారు. గ్రామాలలో పాత ఇండ్లు,గుడిసెలు,శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలన్నారు.తడిసిన కరెంటు స్తంభా లను తాకరాదని, లైన్‌కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదని, విద్యుత్తు లైనుకు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియజేయాలని మాద యాదగిరి ప్రజలకు సూచించారు.

# డిండి ఆయకట్టు పరిధిలోని పంటలకు పూర్తి స్థాయి నీరు

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**డిండి, ఆగస్టు 31,ప్రభాతవార్త** డిండి ప్రాజెక్టు కింద సాగవుతున్న పంటలకు ప్రతి ఎకరానికి పంట కాలం పూర్తయ్యేవరకు సాగునీటిని అందిస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు.డిండి ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు నీటిపారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (ఐఒఎ)ద్వారా డిండి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నింపి పంటలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి,నీటి పారుదల శాఖ మంత్రివర్యులకు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# సెప్టెంబర్ 2న సిపిఐఎం జిల్లా ప్లీనరీ సమావేశం

**నల్లగొండ 31 ప్రభాతవార్త**



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నల్లగొండ జిల్లా ప్లీనరీ సమావేశం సెప్టెంబర్ 2న సోమవారం నాడు ఉదయం 10 గంటలకు మిర్యాల గూడలో జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈ ప్లీనరీ సమా వేశానికి పార్టీ గ్రామశాఖ కార్యదర్శులు, సిపిఎం జిల్లా, మండల కమిటీ సభ్యులు పూర్తికాలం కార్యకర్తలు తప్పకుండా హాజరుకావాలని తెలిపారు. ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని అన్నారు.

# వేముల శ్రీకాంత్ మృతి బాధాకరం

## మాజీ శాసనసభ్యులు రవీంద్రకుమార్



**డిండి, ఆగస్టు 31,ప్రభాతవార్త** డిండి మండలం తవక్లపూర్ గ్రామానికీ చెందిన వేముల శ్రీకాంత్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం తవక్లాపూర్ గ్రామంలో శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పరామర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.శ్రీకాంత్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయనవెంట ముక్కమళ్ళ బాలయ్య,అరెకంటి రాములు, మాజీ సర్పంచ్ కృష్ణయ్య,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,గోరేటి జైపాల్,వెంకటేశ్వర్ రావు, రజినీకాంత్, తదితరులు ఉన్నారు.

# వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

**డిండి, ఆగస్టు 31,ప్రభాతవార్త**

వర్షాకాలంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న సమయంలో విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిండి మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ విజయ్‌ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.తడిసిన కరెంటు స్తంభాలను తాకరాదని, లైన్‌కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదని,విద్యుత్తు లైనుకు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియజేయాలని, పార్కులల,గాని స్టేడియంలోగాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదని,ఇంట్లోవున్న స్విచ్ బోర్డులను తడిచేతులతో ముట్టుకోరాదన్నారు.అదేవిధంగా బయటపెట్టిన లైట్లు నీటితో తడవకుండా జాగ్రత్త పడాలని, కరెంటుకు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదని, చిన్నపిల్లలను కరెంటు వస్తువుల వద్దకు వెళ్లకుండా చూడాలని, ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదని,గాలిదుమారం వర్షం వలన తెగిన విద్యుత్తు ముట్టుకోరాదని ఇంటిలో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువులను ముట్టుకోవాలని, ఉరుములు మెరుపుల సమయంలో డిస్కనెక్షన్ తొలగించాలని, వర్షం వస్తున్నప్పుడు టీవీ ఫ్రిడ్జ్ వాటర్ మోటార్స్,కంప్యూటర్లో స్విచ్‌లను ఆఫ్ చేయాలని లేనిచో షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. కరెంటు లైన్‌కి అదేవిధంగా కరెంటు లైన్ కింద సెల్ఫోన్ మాట్లాడవద్దని ఇంట్లోకి వచ్చే సర్వీసు వేరు ఏమైనా డ్యామేజ్ అయినచో వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాలని ప్రతి కరెంటు వస్తువుకు ఎర్త్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు,

# నిబంధనలు పాటించి ప్రశాంతంగా వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలి

### -మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ నరేష్‌కుమార్

*మిర్యాలగూడ, అగస్టు 31 ప్రభాతవార్త*



శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ నరేష్‌కుమార్ అన్నారు. ఈనెల 7న జరుపుకోనున్న వినాయకచవితి పండుగ సందర్భంగామండలంలోని అన్ని రాజకీయపార్టీల నాయకుల, మత బాధ్యులతో స్థానికంగా రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన శాంతి కమిటి సమావేశంలోఅయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుపై ముందస్తుగా అన్‌లైన్‌లో నిర్ణీత నమూనాలో నిర్వాహకులునిర్ధేశించిన అన్ని అంశాలతో కూడిన పూర్తి సమాచారం ప్రకారం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విగ్రహాల ఏర్పాటు స్థలం,నిర్వహక కమిటి సభ్యుల సమాచారం, నిమజ్జన సమయం, తేది, ప్రదేశాలను ముందస్తుగా పోలీసులకు తెలియజేయాలన్నారు. నిమజ్జన సమయంలోడిజేలకు అనుమతి లేదని, రాత్రి 11గంటల లోపు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మండపాల వద్ద నిర్వాహకులు విధిగా ఉండాలన్నారు.ప్రజా జీవనానికి భంగం కలుగకుండా మైకులను వినియోగించుకోవాలని, ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా వ్యహరించాలన్నారు. ప్రభుత్వనిబంధనలు పాటించి ప్రశాంతంగా వినాయక చవితి వేడుకలను, నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించి పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ ఉమాపతి, హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు, కానిస్టేబుళ్లు గడ్డం అరుణ,సైదులు, మోహన్, ఉష తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌ను నియంత్రించండి

### ... ఎంపిడివో

*త్రిపురారం,31ఆగస్ట్,ప్రభాతవార్త:*



బాబుసాయిపేట వద్ద నిర్మిస్తున్న నూతన వంతెన కిందిభాగంలో రాకపోకల నిమిత్తం ఏర్పాటు చేసిన తాత్కాలిక రహదారి ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు పూర్తిగా ధ్వంసం అయ్యింది. దీంతో త్రిపురారం,కుక్కడం రహదారిపై ప్రజలు రాకపోకల నిమిత్తం తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవడంతో విషయం తెలుసుకున్న ఇన్చార్జ్ ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి కుండపోత వర్షంలో అక్కడికి చేరుకుని పోలీసుల సహాయంతో వరద నీటిలో రాకపోకలు జరుగకుండా వాహనదారులను,ప్రజలను నియంత్రించేందుకు కొట్టుకుపోయిన రహదారికి ఇరువైపులా తాత్కాలికంగా నిలిపే చర్యలు చేపట్టారు. సమస్యపై సంబందిత ఏఈ శ్రీనివాస్‌తో మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. భారీ వర్షాలతో పాటు పెద్దదేవులపల్లి నుంచి తుంగపాడు బంధానికి వచ్చే నీటితో వరద ఉధృతి పెరిగే ప్రమాదం ఉన్నందున ఈ రహదారిపై తాత్కాలిక ఏర్పాటు చేసేవరకు ప్రయాణం చేయవద్దని కోరారు. వెంటనే స్పందించిన అధికారులు తాత్కాలిక రహదారిని పూర్తిగా తొలగించే పనులు ప్రారంభించడంతోపాటు ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో రాకపోకలను పునరుద్ధరిస్తామని సదరు గుత్తేదారు తెలిపారు.

## ముమ్మరంగా వార్డు మ్యాపింగ్ పనులు

*త్రిపురారం,31ఆగస్ట్,ప్రభాతవార్త:*



స్థానిక సంస్థల ఎన్నికల కమీషన్ ఆదేశాలమేరకు వార్డు మ్యాపింగ్ పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపి డివో కున్‌రెడ్డి విజయకుమారి అన్నారు మండలంలోని 32 గ్రామ పంచాయతీలలోని 268 వార్డులలో 2019 గ్రామ పంచాయతీ గ్రామ పంచాయతీ ఓటరు జాబితాను అనుసరించి స్థానిక పంచాయతీ కార్యదర్శులు ,బిఎల ఓల సహకారంతో 2024 అసెంబ్లీ ఓటరు జాబితా ప్రాతిపదికన ఒకే కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే వార్డులో ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వచ్చే నెల 1వ తేదీలోగా ఈ పనులు అన్నింటిని పూర్తి చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. ఎన్నికల విధులపట్ల సంబందిత ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని,నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు..ఆమె వెంట ఎంపివో సుధీర్ కుమార్,తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీస్

*త్రిపురారం,31ఆగస్ట్,ప్రభాతవార్త:*

ఎన్నికల విధులపట్ల నిర్లక్ష్యంవహించిన కంపసాగర్ పంచాయతీ కార్యదర్శి ఎం.ఝాన్సీకి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు ఇన్చార్జ్ ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి తెలిపారు. శనివారం ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా సంబందిత గ్రామ పంచాయతీ వార్డు మ్యాపింగ్, సంపద వనాల నిర్వహణ, ఉపాధిహామీ ,తదితర పనుల నిర్వహణలో స్థానికంగా అందుబాటులో లేకపోవడంతోపాటు మండల స్థాయి అధికారుల గ్రామ సందర్శన సమయంలో అందుబాటులో లేకపోవడమే కాకుండా సమాచార సేకరణకు సైతం ఫోన్ స్విచాఫ్ చేయడం లాంటి చర్యలపై ఉన్నతాధికారులకు సంబందిత విషయాన్ని నివేదించినట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు 24 గంటల్లోగా సంబందిత కార్యదర్శి పై విషయాలనై జారీ చేసిన షోకాజ్ నోటీసుకు రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని, లేకుంటే విధుల నుండి టర్మినేట్ చేయనున్నట్లు ఆమె తెలిపారు.

## ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

*మోటకొండూర్ ప్రభాతవార్త ఆగస్టు 31:*




మోటకొండూర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సురుపంగా శివలింగం అన్నారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని వర్టూరు గ్రామంలో శనివారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరేష్, ఆనంద్, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలుల వర్షంతో నేలకొరిగిన పత్తి పంట, చెట్టు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలంలో శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఈదురు గాలుల వర్షం కొనసాగడంతో పత్తి పంట నేల కరగడంతోపాటు, పలుచోట్ల చెట్లు కూలిపోయాయి. రాజాపేట మండలం కేంద్రానికి చెందిన రైతు గాండ్ల నర్సింగరావు వ్యవసాయ భాయ్ వ్ద సేద్యం చేసిన మూడు ఎకరాల పత్తి పంట ఎదురుగాలుల వానతో నెలకొరిగింది. అదేవిధంగా బాయి గట్టు పైన ఉన్న పెద్ద వేపచెట్టు కూలిపోయింది. దీంతో తాను ఎంతో నష్టపోయినట్లు బాధిత రైతు నరసింహారావు చెప్పారు. మండలంలోని అనేక గ్రామాల్లో ఇలాంటి పరిస్థితి నెలకొందని ప్రభత్వం అధికారులు న్యాయం చేయాలని కోరారు.

# మిర్యాలగూడ వార్త

## సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి

### -సంఘం అధ్యక్షులు దశరథనాయక్

*మిర్యాలగూడ, అగస్టు 31 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం రాత్రికి రాత్రి ఒప్పందం చేసుకొని సిపిఎస్‌ను తీసుకొచ్చిందని, దీంతో లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిందని బంజారా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దశరధనాయక్ అన్నారు. శనివారం స్థానికంగా అయన వ రద్దు చేసి ఓపి ఎస్ విధానాన్ని అమలు చేయాలని, ముప్పై ఏళ్లకు పైగా సర్వీస్ పూర్తి చేసుకొని ఉద్యోగం నుండి రిటైర్డ్ అయిన తర్వాతపెన్షన్ లేకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ తీసుకరావాలని, కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన యుపిఎస్ పెన్షన్‌తో ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. అయన వెంట నాయకులు మక్లనాయక్,శ్రీను, రమేష్, లాలులున్నారు.

## ఈనెల 2న క్రైస్తవ అత్మీయ సమ్మేళనం

*మిర్యాలగూడ, అగస్టు 31 ప్రభాతవార్త*

ఈనెల 2న మిర్యాలగూడ పట్టణంలోని విజయగార్డెన్‌లో క్రైస్తవ అత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ముండ్లగిరి కాంతయ్య చిలుక విద్యాసాగర్‌లు శనివారం తెలిపారు. సమావేశంలో క్రైస్తవ సమస్యలపైచర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅథిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, రెవా దీపక్‌జాన్, వినయ్‌దీప్‌లుహాజరుకానున్నట్లు పేర్కొన్నారు. క్రీస్తు ఉపసకులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

## రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

*మిర్యాలగూడ, అగస్టు 31 ప్రభాతవార్త*



సమగ్ర శిశు అభివృద్ధిశాఖ (ఐసిడిఎస్) అధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలలో సెప్టెంబర్ 1 నుండి 30 వరకు నిర్వహించే రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలను నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం ఘనంగా నిర్వహించాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. శనివారం స్థానికంగా అమె విలేకర్లతోమాట్లాడుతూ పోషణ మాసోత్సవాల్లో భాగంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు రక్తహీనత, గ్రోత్ మానిటరింగ్, పోషక విలువలతో కూడిన అనుబంధ అహారం,తల్లిపాల ప్రాముఖ్యత, 'పోషణ్ భీపడాయిభీ ఫ్రీస్కూల్, లెర్నింగ్ కార్నర్‌లను ప్రోత్సహించడం, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగానిర్వహించే ఈ కార్యక్రమాన్ని నిర్ధారిత షెడ్యూల్ ప్రకారం ఘనంగా నిర్వహించి విజయవంతం చేసేలా అందరూ కృషి చేయాలన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుని మృతికి ఆర్ధిక చేయూతనందించిన డాక్టర్ జ్యోతి

*వలిగొండ ప్రభాతవార్త:*

వలిగొండ గ్రామపంచాయతీలో వాటర్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న పల్లెర్ల మారయ్య(55) గుండె పోటుతో మృతి చెందగా వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జ్యోతి శనివారం కారక్మికుని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అరిపనంచి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్ధిక సహాయాన్ని అందించారు.

# ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ..ఎస్ఐ పెరిక రవీందర్



*పెన్‌పహాడ్,31ఆగస్ట్,ప్రభాతవార్త:*

మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,ముంపు ప్రాంతాలను గమనించుకోవాలని ఎస్ఐ పెరిక రవీందర్ కోరారు.శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.ఏ సమయంలోనైనా ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా వాహనదారులు వేగాన్ని తగ్గించుకుని వాహనాలు నడపాలని, అతివేగంవల్ల వర్షం పడ్డ చోట గుంతలు పడిన ప్రాంతాలు కనిపించవని, వాటిని గమనించుకుని ప్రయాణం చేయాలన్నారు. అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలని సూచించారు.వర్షం పూర్తిగా తగ్గిపోయేవరకు ఎవరు కూడా విద్యుత్ స్తంభాలు,వ్యవసాయ మోటార్లు,వైర్లను తాకవద్దని ,ప్రమాదాలకు లోనైతే వెంటనే సంబందిత అధికారులకు సమాచారం అందించాలన్నారు భారీ వర్షాల కారణంగా గ్రామాల్లోని చెరువులు,కుంటలు నిండు కుండలను తలపిస్తున్నాయని ఎవరు కూడా వాటివైపు వెళ్లి ప్రమాదాలకు లోను కావద్దని అన్నారు. అదేవిదంగా నిరంతం పోలీస్ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.గ్రామాలలో పాత ఇండ్ల గోడలు కూలి ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంటుందని వాటివద్ద గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,అనేక ప్రాంతాలలో తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఇప్పటికే వాతావరణ శాఖ రానున్న ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ఒక ప్రకటనలో వెల్లడించిందని నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తాయని ,దీంతో తుఫాన్ ప్రభావం వల్ల వర్షం కురుస్తుందని మండలలో అధిక వర్షపాతం నమోదు అవుతుందని ,ఈదులు గాలులు వీస్తాయని ఐఎండి అలర్ట్ జారీ చేసిందని తెలిపారు.

# చినుకుపడితే చిత్తడే...

## ..వాగులను తలపిస్తున్న ప్రధాన వీధులు

*పెన్‌పహాడ్,31ఆగస్ట్,ప్రభాతవార్త:*

మండలంలోని గ్రామాలలో చినుకు పడితే రహదారులు చిత్తడి చిత్తడిగా మారుతున్నాయి. గత ప్రభుత్వంలో సిసి రోడ్లు వేసి డ్రైనేజి నిర్మించకపోవడంతో పడిన వర్షం పడట్టే రహదారులపై నిలుస్తున్నాయి.దీంతో గ్రామాలలో పలు వీధులు వాగులను తలపిస్తూ ,మరికొన్ని బురదమయంగా అధ్వాన్నంగా కాలు బయట పెట్టలేని విధంగా మారాయని గ్రామాల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలు నిర్మించకపోవడంతో వర్షపు నీరు గృహాల్లోకి చేరి నానా అవస్థలకు గురువుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆంధోళనకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని సీతారాంపురం కాలనీలో శనివారం కురిసిన వర్షానికి పలు వీధుల్లో నీరు నిలిచిపోయి ఇంట్లో వ్యక్తులు బయటకు అడుగు పెట్టలేని విదంగా వర్షపు నీరు,అదేవిదంగా డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేక మురుగు నీరు కలిసిపోయి వీధులలో నిలిపోయాయి.గత కొన్ని రోజులుగా విష జ్వరాల బారిన పడిన ప్రజలకు కంటిమీద కునుకు లేకుంగా బాధపడుతుంటే వాతావరణంలో తుఫాన్ ప్రభావంతో ఒక్కసారిగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షపు నీరు ,మురుగు నీరు కలిసి వీధులలో నిలిచిపోవడంతో వీధులు దుర్గంధమయంగా మారాయి.లింగాల గ్రామంలో ప్రధాన రహదారివెంట పాఠశాలనుండి ఫెర్టిలైజర్స్ షాప్ వరకు పది లక్షల వ్యయంతో నిర్మించిన డ్రైనేజి నిరుపయోగంగా మారి గ్రామంలోని 6వ వార్డులో ఉన్న సుమారు 50 గృహాలు నీటిలో మునిగే పరిస్థితి దాపురించింది.అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడం గమనార్హం.వీధులలోని రోడ్లన్నీ సిసి



రోడ్లు వేసినా వర్షం వచ్చినప్పుడు మాత్రం తాము బుదనీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సీతారాంపురం కాలనీలోని జింజిరాల లక్ష్మమ్మ ఇంటిముందు వర్షపు నీరు నిలిచిపోయి మడుగును తలపిస్తుంది.స్థానిక ప్రజలు మాట్లాడుతూ వర్షం పడినప్పుడల్లా మా పరిస్థితి చాలా ధారుణంగా ఉంటుందని, ఇంట్లోనుంచి కలు బయటకు పెట్టలేకపోతున్నామని,పరిసరాలు తాము ఎంత శుభ్రంగా ఉంచుకుంటున్నా అస్తవ్యస్థ డ్రైనేజి నిర్మాణం వల్ల,గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల దోమలు పెరిగిపోతున్నాయని, విష జ్వరాల బారిన పడుతున్నామని వాపోయారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాధుడే లేకుండా పోయాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు నూతనంగా విచ్చేసిన పంచాయతీ కార్యదర్శులు ,ప్రత్యేక అధికారులు ఈ వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యల పట్ల దృష్టి సారించాలని గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దాతల సహకారం మరువలేనిది

*మోతె,31ఆగస్ట్,ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు దాతలు అందించిన సహకారం మరువలేనిదని ఇంచార్జ్ ప్రధానోపాద్యాయులు రాంరెడ్డి అన్నారు.శనివారం నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల క్రీడా దుస్తుల పంపిణి కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడారు.నామవరం గ్రామానికి చెందిన కీసర వినీత్‌రెడ్డి జ్ఞాపకార్థం ,వారి తండ్రి కీసర జైపాల్‌రెడ్డి క్రీడా దుస్తులను విద్యార్థులకు అందించడం జరిగింది.పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహకారం అందించాల్సిందిగా పాఠశాల ప్రధానోపాద్యాయులు,ఉపాద్యాయులు వారిని సంప్రదించగా, వెంటనే వారి కుమారుడి జ్ఞాపకార్థం బాలురు,బాలికల ఆటలకు సంబందించి 30 వేల రూపాయల విలువ గల క్రీడా దుస్తులు జెర్సీ ,షాట్,టీషర్ట్,లోయర్,ఇన్నర్ దుస్తులను అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాయం రవీందర్‌రెడ్డి,చెవుగోని శ్రీను,వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి,సురేష్,రహేలా కుమారి, సుధీర్,మురళి,కోటి,మల్లయ్య, వెంకటేశ్వర్లు,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.




# వికలాంగుల మండల మహాసభలను జయప్రదం చేయాలి

## చినపంగి నరసయ్య

*పెన్‌పహాడ్,31ఆగస్ట్,ప్రభాతవార్త:*



ఈ నెల 5న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్‌లో జరిగే వికలాంగుల జాతీయ వేదిక నియోజకవర్గ పరిధిలో గల మండల మహాసభలను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు చినపంగి నరసయ్య, కోరారు.శనివారం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.వికలాంగులు ఎదుర్కొంటున్న సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తుననన 6 వేల రూపాయ ల పెన్షన్ సాధనకోసం ప్రతి ఉధ్యమించేలా ఈ మహాసభలో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు.2010న ఏర్పడిన వికలాంగుల జాతీయ వేదిక అనతి కాలంలోని దేశవ్యాప్తంగా విస్తరించి వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తున్న సంఘం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అన్నారు. మండలంలో ఉన్న వికలాంగులందరూ ఈ మహాసభలలో పాల్గొని మండల కమిటీని ఎన్నుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రణపంగ కృష్ణ,మామిడి పరంధాములు, నెమ్మాది లక్ష్మి,లక్కపాక ముత్తయ్య, చందా లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.




# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*నకిరేకల్ 31 ప్రభాతవార్త*



మరో రెండు రోజుల పాటు వర్షాలు కురియనున్న దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంతో ఉండాలి. మట్టి మిద్దెలు కూలిపోయేందుకు సిద్దంగా ఉన్న ఇండ్లలో ఎవరు ఉండకూడదు, అవసరమైతేనే తప్ప బయటకు రాకూడదు. కాలువలు వాగులు చెంపవులలోకి వెళ్లకూడదు. రోడ్లపై కరెంట్ స్తంభాలు పొలాల వద్ద మోటర్లు స్టార్టర్స్ పెట్టెలు వైర్ల వంటి విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

### వార్త కథనానికి స్పందన

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## ...డిఎం హెచ్ఓ డాక్టర్ కోటాచలం

*నూతనకల్,31ఆగస్ట్,ప్రభాతవార్త:*



విధుల్లో నిర్లక్ష్యం వహిసేనత కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం హెచ్చరించారు.శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ వార్త దినపత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి స్పందించి ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు.సమయపాలన పాటించని సిబ్బందిపై మెమోలు జారీ చేయనున్నట్లు వారు తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రైవేటు ఆసుసత్రులను తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనల మేరకు అసుపత్రులను నిర్వహించాలని నిర్వాహకులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర అశ్రిత రెడ్డి,చరణ్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు మార్కెట్‌కి సెలవు

*తిరుమలగిరి ప్రభతవార్త:*

సెలవు దని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం వారాంతపు సెలవు, సోమవారం అమావస్య సందర్భంగా మార్కెట్ యార్డుకు కార్యాలయానికి సెలవులు ఉందని తెలిపారు. సెలవు రోజులలో మార్కెట్‌కు ఎలాంటి సరుకులు తీసుకొని రాకుండా చూసుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక కమిషన్ దారుని బాధ్యత అన్నారు. విషయాన్ని రైతు సోదరులు కమిషన్ దారులు గమనించి మార్కెట్ యార్డ్‌కు ఏలాంటి సరుకులు తీసుకురాకూడదని, ఒకవేళ తెచ్చినచో అట్టి రైతుకు, సరుకులకు ఆ యొక్క కమిషన్ దారుడే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. కమిషన్ దారుడి మరుసాటి రోజు టెండర్ ప్రక్రియ నిలిపివేస్తామని తెలిపారు. దీనిని ఉల్లంగించినవారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరిగి మూడో తేదీ మంగళవారం ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే సరుకులను యార్డులోనికి అనుమతించి క్రయవిక్రయాలు జరుపుతాయని తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతుకే.జెండగే

*భువనగిరి ప్రభాతవార్త:*

గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను దిగ్విజయంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను ఆయన డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిలల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిలల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డిలతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు, ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేయాలని, వినాయకుల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాపులు సిద్ధం చేసుకోవాలని, అవసరమైన రూట్లలో రోడ్ల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఘనంగా పండగ వాతావరణంలో జరుపుకునేందుకు సహాయ సహకారాలు అందివ్వాలని తెలిపారు. గ్రామాలలో సమన్వయ మీటింగులు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు.



-డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ..

ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు, గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, విగ్రహాలకు తగ్గట్లుగా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని, నిమజ్జనానికి వినియోగించే వాహనాలకు కండిషన్‌లో ఉన్న వాహనాలను ఉపయోగించాలన్నారు. గణేష్ నిమజ్జనానికి తరలించే వాహన డ్రైవర్లు నైపుణ్యం కలిగి ఉండాలన్నారు. శాంతి భద్రతలు పరిరక్షించే విధంగా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి సంఘం సభ్యులు, ఉత్సవ కమిటీల సభ్యులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారిపై చర్య తీసుకోవాలి

## -జిల్లా కేంద్రంలో జగ్జీవన్ రాం విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలలో నిరసన

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



దళిత ఎమ్మెల్యే వేముల వీరేశంను అవమానపరచిన పోలీస్ అధికారిపై చర్య తీసుకోవాలని శనివవారం పట్టణ కేంద్రంలోని జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్‌లు మాట్లాడుతూ.. భువనగిరి పట్టణ కేనరందంలో శుక్రవారం ఏర్పాటుచేసిన నీటిపారుదల సమీక్ష సమావేశానికి విచ్చేసిన ఉమ్మడి జిల్లా మంత్రి ఉత్తం కుమర్ రెడ్డి హెలిప్యాడ్ వద్దకు సావగతం పలకడానికి వెళుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంని పోలీసులు అడ్డగించి అవమానించడం సిగ్గుచేటని అన్నారు. సంఘటనకి సంబంధించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, ఎల్‌హెచ్‌పీఎష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీనావత్ రాజేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి బండారు శివకుమార్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజు నాయక్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన ఆహారం అందించాలి

## -జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని నందనం బొల్లెపల్లిలలో శనివారం నిర్వహించిన అంగన్వాడీ టీచర్స్ సెక్టార్ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి హాజరై మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రానికి సప్లై చేసిన ఆహార పదార్థాలు పాలు, గుడ్లు, పప్పు మొదలైన నాణ్యత చెక్ చేసుకున్న తరనఆవత బయోమెట్రిక్ వేసి సప్లయర్ నుండి తీసుకోవాలని, కేంద్రాలలో ప్రతిరోజు ఆహార పదార్థాలను పరిశీలించాలని, ఎక్స్పైరీ తేదీ దాటినవి ఉంటే పారవేసి శుభ్రంగా పోషకాహార నిల్వలను భద్రపరచుకోవాలన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు పోషణ మాసం కార్యర్కమాలను నిర్వహించి ప్రజలలో మంచి ఆహారపు ఆరోగ్య అలవాట్లుపై అవగాహన కల్పించాల్సిందిగా ఆదేశించారు. విధులలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని టీచర్లను హెచ్చరించారు. ఈ సందర్భంగా అమ్మ కోసం ఒక చెట్టును కంచల్ తండ అంగన్వాడీ కేంద్రంలో నాటారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సీడీపీఓ శైలజ, సూపర్వైజర్లు నర్మద, ఊర్మిళ, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రజాక్, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ హర్ష, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో అన్ని రకాల కేసులు పరిష్కరించుకోవాలి

## -జిల్లా ప్రధాన న్యాయమూంర్తి, అధ్యక్షులు ఎ.జయరాజు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



పట్టణంలోని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. సెప్టెంబర్ 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా ఇప్పటివరకు పెండింగులో ఉన్న, రాజీ పడదగు క్రిమినల్ కేసులలో అధిక కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, ట్రాఫిక్ కేసుల పరిష్కారం అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించి జిల్లా స్థాయిగా వివిధ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసుల విచారణ తీరు, ఎన్‌బిడ్ల్యూ పెండింగు వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశాంలో యాదాద్రి భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర, ఎక్సైజ్ ఎస్‌పీ సైదులు, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ రాధాకృష్ణ, భువనగిరి సబ్ జైల్ సూపరింటెండెంట్ శాఖ వారు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి వార్త

# దశదిన కర్మకు హాజరైన మాజీ డీసీసీబీ చైర్మన్

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు పురపాలక సంఘం 6వ వార్డు బహదూర్ పేటకు చెందిన తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇటీవల మృతి చెందడంతో శనివారం గౌడ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన దశదిన కర్మకు మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుమారులు తీపిరెడ్డి మహేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, సారాబుడ్ల వెంకటరెడ్డి, అశోక్ రెడ్డి, కకుండే సంపత్, వట్టిపల్లి శ్రీనివాస్, కుళ్ళ సిద్ధులు, వెంకటేష్, నర్సింహులు, పల్లె మహేష్, దొంతుల సురేష్, రాయపురం శేఖర్, సుధాకర్, సంగి నాగరాజు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేయకుండా పనులు ఎలా సాధ్యం

## -సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు

*గుండాల ప్రభాతవార్త:*

నిధులు మంజూరు చేయకుండా నిర్దిష్ట గడువు లోపల నవాబుపేట రిజర్వాయర్ కింద భూసేకరణ, కాలువల నిర్మాణ పనులు ఎలా పూర్తి చేస్తారని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలో చిన్న నీటి వనరులపై నిర్వహించిన సమీక్ష సమావేశం ఆలేరు నియోజకవర్గ ప్రజలకు నిరాశే మిగిలిందని అన్నారు. అందుకే చిత్తశుద్ధి లేని మాటలు మానుకొని నిధుల విడుదలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ అంశాలపై సీపీఎం ప్రజలను చైతన్య పరిచి ప్రజా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

# ఘనంగా గాధగాని మల్లయ్య వర్ధంతి వేడుకలు

*మోటకొండూర్ ప్రభాతవార్త ఆగస్టు 31:*

మోటకొండూర్ మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో సీపీఎం శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ గాదగాని మల్లయ్య 19వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ హాజరై మల్లయ్య స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లడుతూ.. మల్లయ్య ఆశయాలను ముందు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదంర్శి గాదగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు బోళ్ల శ్రీనివాసు, బీరకాయల మల్లేష్, గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల కర్ణాకర్, గాధగాని మల్లేష్, జీవికాలపల్లి పాండు, బోలగాని అశోక్ పాల్గొన్నారు.



## వార్డుల వారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలి

### -ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:




భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏల్.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పట్టణంలోని అన్ని వ్డులలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా నాయకులు, కౌన్సిలర్లు సమన్వయంతో వార్డుల వారిగా చేపట్టాలని, రాష్ట్రంలో భువనగిరి పట్టణాన్ని ముందు వరసలో ఉంచే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు పట్టణ ఇన్చార్జి పాదరాజు ఉమా శంకర్ రావు, సుర్వి లావణ్య, ఇండ్ల సత్యవతి, కౌన్సిలర్లు బోర్ర రాకేష్, ఉదయగిరి విజయ్, నల్లమాస సుమా, ఊదరి లక్ష్మి, జనగాం కవిత, ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి తదితరులు పాల్గొన్నారు

## బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు అందించాలి

### -భూ నిర్వాసితులందరికీ వెంటనే డబ్బులు విడుదల చేయాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



జిల్లాలోని 10 మండలాల్లో 1.88 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే బస్వాపురం రిజర్వాయర్‌ను తక్షణమే పూర్తి చేసి, నిర్వాసితులందరికీ వెంటనే డబ్బులు విడుదల చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో సీపీఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, మండల కమిటీ సభ్యులు సిలివేరి ఎల్లయ్య, పాండాల మైసయ్య, మోటె ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మన్సూన్ ప్రిపేర్ ఎమర్జెన్సీ స్పెషల్ టీమ్స్ ఏర్పాటు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలో గత రాత్రి నుండి కురుస్తున్న అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకొని వాతావరణ శాఖ వారి సూచనల మేరకు ఇంకా 72 గంటలు అంటే 3 రోజులు వర్షాలు ఉన్నాయని తెలపడం జరిగింది. కావున పట్టణ ర్పజలు వర్షాల వల్ల ఇబ్బందులు పడకూడదని, ఎవరికైనా ఇబ్బంది ఉన్నవాళ్లు అంటే వరద నీరు ఇళ్లలోకి రావడం లేదా కాలనీ రోడ్డు అంతా కూడా నీటితో మునిగిపోవడం ఎవరిదైనా పాత ఇల్లు ఉంటే ప్రమాదం సంభవించి ఇల్లు కూలడం అటువంటి సంఘటనలు సంభవించినపుడు ప్రజలు ఈ యొక్క మన్సూన్ ప్రిపేర్ ఎమెర్జెన్సీ స్పెషల్ టీమ్స్ సభ్యులు నెంబర్స్‌కి ఫోన్ చేయగలరని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుదా హేమెందర్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ అజయ్ కుమార్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.



## యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు పట్ల హర్షం

### -సీఎంకు ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలేరు నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీటీడీ తరహాలో యాదగిరిగుట్టలో టెంపుల్ బోర్డు ఏర్పాటు చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శనివారం యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. టీటీడీతో తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏరాప్టఉ చేయడం చాలా సంతోషకరమని, టీటీడీ అనుసరించిన తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ద్వారా స్వయం ప్రతిపత్తి, విధి విధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయడం ద్వారా యాదగిరిగుట్ట ఆలయం అభివృద్ధి జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

## యాదగిరీషుని సేవలో ర్రాష్ట బీసీ కమీషన్ చైర్మన్

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారిని శనివారం తెలంగాణ బీసీ కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. పదవులు నిర్వహించడం తన జీవితంలో కొత్తవి కాదని, ఏ జాతుల హక్కుల కోసం కృషి చేశానో ఆ వర్గాలకు చెందిన బీసీ కమిషన్ చైర్మన్‌గా పనిచేయడం తన జీవితంలో మధుర ఘట్టం అని ఆయన తెలిపారు. శనివారం యాదాదీశ్వరుని కుటుంబ సమేతంగా వచ్చి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట ఆలయ ఈవో భాస్కరరావు స్థానిక ఆర్డిఓ జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆయన దర్శన ఏర్పాట్లలో పాల్గొన్నారు. స్వామివారి సన్నిధి ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితులు అర్చక స్వాములు ఆయనకు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాదాలు ఇచ్చారు. అనంతరం ఆలయ వెలపల వకుళభరణం విలేకరులతో కాసేపు మాట్లాడారు. ఇన్నాళ్లుగా తన పదవి బాధ్యతలను కొనసాగించడానికి సహకరించిన రేవంత్ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## నర్సాపురంలో రేషన్ కార్డులేని రైతు రుణమాఫీ కోసం రైతుల వివరాల సేకరణ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం నరసాపురం గ్రామంలో శనివారం రుణమాఫీలో భాగంగా రేషన్ కార్డులు లేని రైతుల కుటుంబ సభ్యుల వివరాల సేకరణ కార్యక్రమానన్ని వ్యవసాయ శాఖ అధికారులు చేపట్టారు. ఏఈఓ వినీత, ప్రిణీత, అంజయ్య బృందం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపట్టారు.



వివరాలను సెల్ఫీలతో అప్‌లోడ్ చేయించారు. గ్రామంలో వివరాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.




## సోషల్ మీడియా ద్వారా మండల ప్రజల నుండి నిధుల సేకరణ, మల్లికార్జున్‌కు అప్పగింత

రాజాపేట ప్రభాతవార్త:



ఆపదలో ఉన్న పేద వారికి ఆర్థిక సాయం చేస్తున్న మండల నాయకులు, ప్రజలు శనివారం కోయ మల్లికార్జున్‌కు అర్థిక సాయం చేసి కుటుంబానికి మనోధైర్యాన్ని అందజేశారు. రాజాపేట గ్రామంలో ఇటీవల ప్రమాదశవాత్తు ఆక్సిడెంట్‌లో కాలు విరిగి సర్జరీ చేయగా కోయ మల్లికార్జున్ నిరుపేద కుటుంబానిక ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రాజాపేట గ్రామ, రాజాపేట మండల ప్రజలు, ఇతర గ్రామాల ప్రజల స్నేహితుల సహకరాంతో రూ.45,900 ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చెలమనపల్లి లక్ష్మీన్, ఎర్రగోపాల జశ్వంత్, సంగం మధు, రంగల్లా శ్రీనివాస్, గువ్వల సిద్దేశ్వర్, కోయ ఉపేందర్, కోయ మధు, సాధనబోయిన శంకర్, కుడికాలు నరేందర్, భూక్య గణేష్, కోయ బాలరాజు, పెద్దోళ్ల కరుణాకర్, కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి వద్ద విద్యుత్తు సదపాయం కల్పించిన ఏఈ చంద్రశేఖర్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని గడికోటలో అన్ని కులాల ప్రజలు బోనాలు సమర్పించి పూజించే పోచమ్మ గుడి వద్ద విద్యుత్ ఏఈ చంద్రశేకర్ ప్రేత్యక శ్రద్ధ తీసుకొని విద్యుత్త సదుపాయాన్ని కల్పించారు. శనివారం విద్యుత్ పూర్తి బాధ్యతలు తీసుకొని సొంత ఖర్చులతో రాజాపేట సిబ్బందితో కలిసి అవసరమైన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వైరు బిగించారు. పోచమ్మ గుడిలో అవసరమైన విద్యుత్ బల్బులు, స్విచ్ బోర్డు వైర్లను రాజాపేట పట్టణ ఆర్యవైశ్య మహిళలు కలిసి ఏర్పాటు చేయించారు. గడికోట ప్రవేశ ద్వారాం నుండి పోచమ్మ గుడి వరకు, అదేవిధంగా గుడి బయట వెలుపల విద్యుత్ చంద్రశేఖర్ కృషి సహకారంతో కరెంటు సరఫరాతోపాటు బల్బులు వెలుగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు, జర్నలిస్టులు ఏఈ చంద్రశేఖర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ సిబ్బందిని అభినందించారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి, ప్రభాతవార్త:

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. మండల పార్టీ



ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సెప్టెంబర్ 6వ తేదీన మండల కేంద్రంలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పండుగల నిర్వహించాలని అన్నారు. మండలంలో అత్యధిక సభ్యత్వాలను నమోదు చేపించాలని, ప్రతి బూతు, గ్రామం, తండాలో చిన్న చిన్న గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి బీజేపీ సభ్యత్వ నమోదు చేపించాలన్నారు. ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ మాట్లాడుతూ.. సాధారణ సభ్యత్వ నమోదు సెప్టెంబర్ 3వ తేదీ నుండి ప్రారంభం జరుగుతాయని, క్రియాశీల సభ్యత్వ నమోదు అక్టోబర్ నెలలో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శత్రు నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామికి శాంతి పూజలు

నాగారం 31 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామికి శాంతి పూజలు చేశారు. శ్రావణమాసం మొదలు కాగానే గ్రామాలలో నాటి నుండి ఆనవాయితీగా ఆంజనేయ స్వామిని రాత్రి సమయంలో భజనజలతో ఊరేగిస్తూ భక్తిశ్రద్ధలతో 21 రోజుల వరకు పూజలు నిర్వహిస్తారు. చివరి రోజు ఆంజనేయ స్వామికి చేదుర వేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇలా చేయడం ద్వారా గ్రామంలో ఆశుభాలు తొలగి గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉంటారని ప్రజల నమ్మకం. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పసుపులేటి వెంకట్‌రెడ్డి, శీల కృష్ణమూర్తి, లింగమల్లు, నర్సయ్య, ఉప్పలయ్య, మధు, వీరమల్లు, యాదగిరి, అశోక్, రవిందర్, నాతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

## -కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు

### -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, సూర్యాపేట:



వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం విసి కాన్ఫరెన్స్ హాల్లో నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతాతో కలిసి కలెక్టర్ వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వాతావరణ శాఖ సూచన మేరకు రబోయే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ నడుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక నేపథనయంలో జిల్లాకి ఆరెజ్ అలెర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థఇ వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాలలో ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. రాబోయే రెండు, మూడు రోజులు చాలా కీలకమని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా స్థాయిలో 24 గంటలు పనిచేయు విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ర్పజలు ఏదేని అత్యవసర సేవలకు 6281492368 కంట్రోల్ రూమ్ నెంబర్‌కు కాల్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈఓ అప్పారావు, డీఎఫ్ఓ సతీష్ కుమార్, ఆర్డీవోలు సూర్యనారాయణ, శ్రీనివాసులు, డిఈఓ అశోక్, సీపీఓ నాయక్, డీటీడీఓ శంకర్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, డిసిఓ పద్మ, డిఎంహెచ్‌వో కోటచలం, మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

మోత్కూర్ ప్రభాతవార్త:



ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అడిషనల్ జిల్లా వైదానయధికారి మనోహర్ కోరారు. మున్సిపల్ కేంద్రంలోని పిహెచ్సి శనివారం సందర్శించారు. ఆసుపత్రిలో ఉన్న రిజిస్టర్‌ను పనిచేసే అధికారులు తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ అమరావతి, సిహెచ్.దేవికి, పీహెచ్ఎల్ సబితా, సూపర్వైజర్ ఊర్మిళ ఖాన్, స్టాఫ్ నర్స్ లాబ్ టెక్నిషియన్ డిఈఓ ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాతవార్త వార్తకు స్పందన

తిరుమలగిరి ప్రభాతవార్త:

వార్త పత్రికలో ఆగస్టు 2న వచ్చిన పిఎస్ఎస్‌ల అంతా గోల్ మాల్ వార్తకు స్పందించిన అధికారులు రైతులకు రుణమాఫీ విషయంలో న్యాయం చేశారు. తిరుమలగిరి ఇఎస్‌సీఎస్‌లలో తాటిపాముల గ్రామానికి చెందిన యామగాని ఐలయ్యకు అప్పు లేకుండ లక్ష రూపాయల అప్పు ఉన్నట్లుగా, అలాగే కారుపోతుల శ్రీనుకు 54,500 అప్పు ఉండగా లక్ష రూపాయలు అప్పు ఉన్నట్టుగా రికార్డులు చూపించడంతో వారికి ఇతర బ్యాంకులు అప్పు ఉండడంతో రుణమాఫీ కాకుండా పోయింది. దీనిపైన ప్రభాతవార్త వార్త కథనం ప్రచురించడంతో అధికారులపైన విచారణ జరిపారు. అయినా స్పందించకపోవడంతో ఈ రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో డీసీఓ రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించడంతో డి.శివ ఆదేశాల మేరకు స్పందించిన తిరుమలగిరి పీఏసీ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, సీఈవో వినయ్ కృష్ణారెడ్డి, వెంటనే యమగాని ఐలయ్యకు అప్పు లేనట్లుగా కారపోతుల శ్రీనివాస్‌కు 54,500 ఉన్నదని, అలాగే మరికొంతమంది రైతులకు కూడా రుణమాఫీ అయ్యే విధంగా వారి రికార్డులు రుణమాఫీ అయ్యేవిధంగా వారి రికార్డులు తీసుకున్నప్పుడు వాస్తవంగా ఇవ్వడంతో వారికి రుణమాఫీ వర్తించే అవకాశం లభించింది.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దామోదర్ రెడ్డి

అడ్డగూడూరు ప్రభాతవార్త:

పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కదారి రమేష్ తండ్రి కదారి పెద్ద మల్లయ్య దశదినకర్మకు శనివారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి హాజరయ్యారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, సీనియర్ నాయకులు వల్లంబట్ల రవీందర్‌రావు, బొమ్మగాని లక్ష్మయ్య, బండి నరసింహస్వామి, గూడెపు నాగరాజు, మారిశెట్టి మల్లేష్, కన్నెబోయిన లింగస్వామి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి కూలిన చెట్లు, విరిగిన స్తంభాలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో శనివారం కురిసిన వర్షానికి చెట్లు కూలి, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. మంగమ్మగూడెం, అడ్డగూడూరు రోడ్డుపై చెట్టు విరిగి రాకపోకలకు అంతరాయం కలిగింది. పట్టణ కేంద్రంలో మూడు ట్రాన్స్ఫార్మలు, చౌల్లరామారంలో స్తంభాలు కూలిపోయాయి. దీంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. పలు గ్రామాల్లో ఇండ్లపై కప్పులు లేచిపోయాయి.

# గడువులోగా సీఎంఆర్ పూర్తి చేయాలి

## -సీఎంఆర్ బకాయిలు చెల్లించని యాజమాన్యంపై చర్యలు తప్పవు-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, సూర్యాపేట:

గడువులోపు సిఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు అదనపు కలెక్టర్ బి.ఎస్.లతతో కలిసి సివిల్ సప్లై అధికారులతో, మిల్లర్ల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2023-2024 ఖరీఫ్, రబీ సీజన్ లక్ష్యాలను సెప్టెంబర్ 30వ తేదీ కల్లా పూర్తి చేయాలని తెలిపారు. గతంలో సీఎంఆర్ చెల్లించని వారిపై అలాగే నిర్లక్ష్యంవహించిన మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు అదనపు కలెక్టర్ బిఎస్ లత మిల్లర్లతో పెండింగ్‌లో ఉన్న 2023-2024 ఖరీఫ్, రబీ సీజన్‌లకి సంబంధించిన సీఎంఆర్‌ని చదివి వినిపించారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ డి.రాజేశ్వర్, సివిల్ సప్లై కార్పొరేషన్ డిఎం టీఎన్ఎస్ ప్రసాద్, ఏసీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లై డిటీలు రాజశేఖర్, రాంరెడ్డి, నాగలక్ష్మి, విజయశేఖర్, మిల్లర్ల యాజమాన్యం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభినయ యూత్ నూతన అధ్యక్షుడిగా జోగు రవీందర్

భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

అభినయ యూత్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షుడిగా జోగు రవీందర్, ఉపాధ్యక్షుడిగా సుంకి సాయికుమార్, ప్రధాన కార్యదర్శి వేముల నరేష్, కోశాధికారిగా వల్లాల బాలరాజ్, సహాయ కార్యదర్శి మహేశ్వరం ప్రసాద్, సహాయ కోశాధికారి కొయ్యాడ లింగస్వామి, క్రీడల కార్యదర్శి గుజ్జ పద్మాఋషి, సిద్దుల దయాకర్, సాంస్కృతిక కార్యదర్శి గుండు శ్రీధర్, బిజ్జ బాలకృష్ణ, సభ్యులుగా వర్కాల గణేష్‌కుమార్, గంజి నరసింహా, విడం పవన్‌కుమార్, గుమ్మడి రమేష్, రచ్చ శేఖర్, జోగు లక్ష్మీనారాయణ, గంజి చంద్రశేఖర్, కారంపూడి బాలరాజు ఎన్నికయ్యారు.

# తుంగతుర్తి వార్త

# ఓటరు జాబితా సవరణ ఇంటింటి సర్వేను త్వరగా పూర్తి చేయాలి : ఆర్డిఓ

నాగారం 31 ప్రభాతవార్త



ఓటర్ లిస్టు సవరణ ఇంటింటి సర్వేను త్వరగా పూర్తి చేయాలని సూర్యాపేట జిల్లా ఆర్డిఓ ఆర్.వేణుమాధవరావు అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంలోని తహసీల్దార్ మరియు ఎంపిడిఓ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటర్ జాబితా సవరణలో భాగంగా బిఎల్ఓలు చేస్తున్న సర్వేను పరిశీలించారు. ఓటర్ లిస్టు సవరణ పారదర్శకంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ మారయ్య, జానీమియా, పంచాయతీ సెక్రటరీలు చంద్రశేఖర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలి : ఎస్ఐ

నాగారం 31 ప్రభాతవార్త



విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోని శ్రద్ధగా చదువుకోవాలని నాగారం ఎస్ఐ ఐలయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని అన్నారు. అనంతరం ఆదర్శ పాఠశాల మాజీ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ పదవ తరగతిలో 10 జీపిఏ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక హుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కుంట రమేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, యాకమల్లు, మానస, రాజేందర్, కరుణాకర్, గణేష్, నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం తుంగతుర్తి రహదారిపై కూలిన చెట్టు

నాగారం 31 ప్రభాతవార్త

శనివారం కురిసిన భారీ వర్షానికి నాగారం నుండి తుంగతుర్తికి వెళ్లే రహదారిపై నాగారం గ్రామ శివారులోని మూల మలుపు వద్ద చెట్టు కూలి రోడ్డుపై పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూలిన చెట్టు రోడ్డుపై సగాని కంటే ఎక్కువ ఆక్రమించడం వలన ఆదమరిస్తే ప్రాణాలు గాల్లో కలవాల్సిందేనని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షకాలంలో ప్రతిరోజు పర్యవేక్షించాల్సిన ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.



# కలెక్టర్ కస్తూర్బా స్కూల్ ఆకస్మిక తనిఖీ

**వరంగల్, ఆగష్టు 31, ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఖానాపూర్ మండల్ అశోక్ నగర్‌లోని కస్తూర్బా (కెజివిబి) స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల అందులో ఉన్న అంగన్వాడీ కేంద్రంతో పాటు ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అశోక్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పిల్లల క్లాస్ రూమ్‌లు, వంట గదిలో ఉన్న, కూరగాయలు, ధాన్యం నిలువ గదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులకు ఇచ్చే ఆహారం నాణ్యత ప్రమాణాలు పరిశీలనకు ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌కు శాంపల్స్ పంపించాలని ఖానాపూర్ తహసీల్దార్ కిరణ్ కుమార్‌కు ఆదేశాలు ఇచ్చారు. అశోక్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ తనిఖీలో భాగంగా ఆహారం నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో స్కూల్ హెడ్‌మాస్టర్, అంగన్వాడి టీచర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వం నిర్దేశించిన పిల్లల ఆహార నియమాల పట్టిక (మెను) ప్రదర్శించాలని అంగన్వాడి టీచర్‌ను ఆదేశించారు. వర్షాకాలంలో పాఠశాలల ఆవరణలో ఆట స్థలాలులో గుంతలు లేకుండా చూసుకోవాలని, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తపడవలసిందిగా, స్కూలు యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్‌కి సంబంధించిన మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తగు సూచనలు ఇచ్చారు. ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శనలో భాగంగా వర్షానికి గదిపై కప్పు కురుస్తుందని గుర్తించి, రానున్న రోజుల్లో ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా, దాని మరమ్మతులకు కావలసిన రిపోర్టును తయారు చేసివ్వాల్సిందిగా డిటిడిఓను ఆదేశించారు.





# మండల విద్యాశాఖ అధికారులకు శిక్షణ



**భూపాలపల్లి, ఆగస్టు31, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలో అభ్యసిస్తున్న విద్యార్థుల వివరాలు, ఉపాధ్యాయుల వివరాలు, పాఠశాలల్లో మౌలిక సదూపాయాలు అన్నింటిని యుడైస్ ప్లస్ నందు ఏ విధంగా నమోదు చేయాలనే విషయంలో ఒక రోజు శిక్షణ మండల విద్యాశాఖ అధికారులకు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను యుడైస్ ప్లస్‌లో నమోదైన వివరాల ప్రకారం నిధులు, మౌళిక సదూపాయాలు కల్పించటం జరుగుతుందన్నారు. కావున లబ్ధి పొందేందుకు తప్పని సరిగా పాఠశాలలకు సంబందించిన వివరాలను సెప్టెంబర్ 30వ తేదిలోగా నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, అసిస్టెంట్ ప్రోగ్రామర్ హేమలత, టెక్నికల్ పర్సన్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

విషజ్వరాలు విజృంభిస్తున్న తరుణంలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వైద్యులకు ఆదేశించారు. శనివారం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం పరిధిలోని ఆస్పత్రులు, వసతిగృహాలు, పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి ఆస్పత్రిలో వైద్యుల అటెండెన్స్, రిజిష్టర్లను తనిఖీచేశారు. ఔట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్‌లకు సంబంధించిన వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజు వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని, సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు ప్రబలుతున్న తరుణంలో రోగులకు మెరుగైన వైద్య అందించాలని ఆదేశించారు. రోగులకు అందించే ఆహారం గురించి ఆరాతీసి నాణ్యమైన, శుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. అలాగే ఆస్పత్రిలో జ్వరంతో బాధపడుతూ చికిత్సకోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రతీ ఒక్కరు వ్యక్తిగతంగా పరిశుభ్రత ఖచ్చితంగా పాటించాలని, స్వచ్ఛమైన కాచిన నీటిని తాగాలని, వేడి ఆహారం తీసుకోవాలని రోగులకు సూచించారు.

### విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే దిశగా సన్నద్ధత కావాలి..:

కేజీబీవీ వసతి గృహాన్ని, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలను, ఎస్సీ వసతి గృహాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా వంటశాలలోని బియ్యం, పప్పు, గుడ్లు తదితర వంటసరుకుల నాణ్యతను పరిశీలించి వంటగదిలో పరిసరాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, పురుగు పట్టిన ఎక్కువ కాలం నిల్వ ఉంచిన ఆహార ఉత్పత్తులను ఉపయోగించకూడదని సిబ్బందిని ఆదేశించారు. అలాగే మరుగుదొడ్లు, మూత్రశాలలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించి శుచి రుచికరమైన మంచి భోజనాన్ని అందించాలన్నారు. అదేవిధంగా 9,10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. 2025 పది ఫలితాల్లో 10జీపీఏ సాధించాలని విద్యార్థులకు సూచించారు. అందుకు తగ్గట్లుగా ఉపాధ్యాయులు చెప్పే బోధన పాఠాలను శ్రద్ధగా విని నేర్చుకోవాలని, మంచి ఫలితాలు సాధించే దిశగా సన్నద్ధత కావాలని సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. అనంతరం మోతె ప్రైవేటు వైద్యశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆస్పత్రిలోని వైద్యులు, సిబ్బందిని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ యాక్టు ప్రకారం నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ప్రతీరోజు అందుబాటులో ఉండే వైద్యుల పేర్లను బోర్డుపై ప్రదర్శించాలని, అలాగే టెస్టుల పేరుతో ఆస్పత్రికి వచ్చే రోగులనుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. అదేవిధంగా ప్రజలకు తెలిసే విధంగా ఆస్పత్రిలో అందించే వివిధ వైద్యసేవల వివరాలను, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, యాక్టు కింద టెస్టుల చార్జీల వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు. వైద్యులు ప్రతీరోజు రోగుకలు అందుబాటులో ఉండాలని తెలిపారు. పర్యవేక్షణలో ఆర్డీవో వెంకన్న, ఇన్‌చార్జి డీఎం హెచ్‌ఓ రవీందర్‌గౌడ్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మధుసూదనచారి, సంబంధిత అధికారులు, సిబ్బంది, వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.





# వసతులతోనే కేసుల సత్వర పరిష్కారం

## రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద



**జనగామ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

న్యాయవాదులకు వసతుల కల్పనతోనే కేసులు సత్వరమే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద అన్నారు. శనివారం హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కోర్టులో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా న్యాయమూర్తులు, న్యాయవాదులతో కలిసి కోర్టు ఆవరణలో మొక్కను నాటారు. మహిళా బార్ అసోసియేషన్‌ను ప్రారంభించి సందర్శించి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం రక్తదాన శిబిరం ప్రారంభించడమే కాకుండా సందర్శకుల కొరకు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును కూడా ప్రారంభించి స్వయంగా వైద్యులచే పలు పరీక్షలు చేయించుకున్నారు. అదేవిధంగా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన బ్యాడ్మెంటన్ కోర్టును ప్రారంభించి బార్ అసోసియేషన్ సభ్యులతో క్రీడలో పాల్గొన్నారు.

మహిళల ఒరకు ఏర్పాటు చేసిన రెస్ట్‌రూమ్‌ను, బార్ అసోసియేషన్‌లో ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్ హాల్‌లో ఎలగందుల చంద్రరుషి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జడ్జి సూరేపల్లి నంద మాట్లాడుతూ న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మధ్య మంచి సత్సంబంధాలు ఉన్నప్పుడే కోర్టులో కక్షిదారులకు సజావుగా న్యాయం జరుగుతుందన్నారు. జనగామ కోర్టులో పర్యటించి ఒకేసారి పలు అభివృద్ధి పనులలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. న్యాయవాదులు పలు సమస్యలను విన్నవించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయవాదుల సమస్యలను నెలలోగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జనగామ బార్ అసోసియేషన్‌లో ఏమైనా సమస్యలు, అవసరాలు ఉంటే తనవంతు సహాయం చేస్తానన్నారు. న్యాయవాదులు కలిసికట్టుగా పనిచేసి కక్షిదారులకు త్వరితగతిన న్యాయం చేకూరేలా కృషి చేయాలన్నారు. ఈసందర్భాన్ని పురస్కరించుకుని బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు కలిసి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందను ఘనంగా శాలువాలు, పూలబొకేలతో సన్మానించారు. సమావేశంలో జనగామ జిల్లా ప్రధాన న్యాయమూరినత రవీంద్రశర్మ, సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సందీప, సీనియర్ అడ్వకేట్ ప్రసాద్‌రావు, జాన్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శ్రీరాం శ్రీనివాస్, స్టీఫెన్, నాగరాజు శర్మ, పన్నీరు చంద్రశేఖర్, సాదిక్‌అలీ, పసునూరి మురళి, జమాల్‌షరీఫ్, సిద్దులు, లక్ష్మణస్వామి, మహేందర్, మహిళా న్యాయవాదులు ఎం.రేణుక, శ్రీదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి నందకు స్వాగతం పలికిన కలెక్టర్, డీసీపీ

**జనగామ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద జనగామ జిల్లాకు విచ్చేసి కోర్టులో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ముందుగా జనగామ జిల్లాకేంద్రంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో హైకోర్టు జడ్జి సూరేపల్లి నందకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లు కలిసి పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. అనంతరం హైకోర్టు జడ్జి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.



# దుగ్గొండిలో గంజాయి పట్టివేత

**దుగ్గొండి, ఆగస్టు 31, ప్రభాతవార్త**

అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకున్న సంఘటన మండల కేంద్రం దుగ్గొండిలో శనివారం నెలకొంది.

ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో దుగ్గొండి బస్టాండ్‌లో ఇద్దరు వ్యక్తులు అనుమానస్పంగా ఉన్న ఇద్దరి వ్యక్తులను తనిఖీ చేయగా వారి వద్ద అందజా రెండు కిలోల గంజాయి లభ్యమైనట్లు నిందితులు కందిపెల్లి మహేష్, కందిపెల్లి రాకేష్ దుగ్గొండి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన వారని, వీరు గంజాయిని కర్ణాటక బీఆర్ సిటీ నుంచి తీసుకువచ్చి అట్టి గంజాయిని వరంగల్ రైల్వే స్టేషన్ ఏరియాలో గుర్తు తెలియని గంజాయి తాగు వ్యక్తులకు అధిక ధరకు అమ్ముకొనుటకు వెళ్ళుటకు బస్సు కోసం ఎదురుచూస్తుండగా అట్టి వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# వర్షాలపై జిల్లా ప్రజలను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన చోట సహాయ సహకారాలు అందించాలన్నారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురియనున్న దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మట్టి మిద్దెలు, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరు నివాసం ఉండొద్దు. మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి కల్పించడం జరుగుతుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు, మూసి ప్రాజెక్టుల గేట్లు తెరిచినందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలు నది పరివాహక ప్రాంతాలలో నీటిలోకి ఎవరు వెళ్లొద్దు. పశువులను సైతం నీటిలోకి తీసుకెళ్లొద్దు. ఈత కొట్టేందుకు యువత నదులు ప్రాజెక్టుల వద్ద నీటిలోకి దిగవద్దు. మత్స్యకారులు చేపలు పట్టేందుకు నీళ్లలోకి వెళ్లవద్దు. పిల్లలు, పెద్దలు నీటి ప్రాంతాల వద్ద సెల్ఫీలు దిగేవారు అప్రమత్తంగా ఉండాలి. వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చేందుకు అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా మనుషులు, పశువులు వెళ్లొద్దు. విద్యుత్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. విద్యుత్ అధికారులు ఎక్కడైనా షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉన్న వాటిని గుర్తించి ముందే తొలగించాలి. వర్షం, గాలుల కారణంగా ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపోయిన, స్తంభాలు ఒరిగిపోయిన తక్షణమే సరి చేయాలి. మున్సిపల్ ప్రాంతాలు, గ్రామాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి. ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే తక్షణమే నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి. మున్సిపాలిటీలు, గ్రామాలలో పారి శుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వ హించాలి. కల్వర్టులు, రోడ్లు పొంగి పొర్లుతు న్నట్లయితే వాటిని దాటే సాహసం ఎవరు చేయొద్దు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, అధికారులు అలాంటి ప్రదేశాలలో తక్షణమే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. బారికేడ్లు ఏర్పాటు చేయాలి. మోటార్ బైకులు వాహనదారులు పొంగిపొర్లి ప్రవహించే కల్వర్టులు, వాగులను దాటే సాహసం చేయవద్దు. వర్షం వల్ల రోడ్డుపై చెట్లు విరిగిపడినట్లయితే తక్షణమే తొలగించాలి. నీటిపారుదల, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు వర్షాల కారణంగా చెరువులు, కుంటలు ఎక్కడైనా నిండి తెగిపోయేందుకు ఆస్కారం ఉన్నచోట తక్షణమే వాటిని గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలి. వర్షం వల్ల రైతులు పంటలు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సరైన సూచనలు, సలహాలు ఇవ్వాలి. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు బారిన పడిన ప్రజలకు తక్షణ చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి, అవసరమైన మందులు, మెడికల్ కిట్లు సిద్ధంగా ఉంచుకోవాలి. రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైన చోట సహాయక చర్యలు చేపట్టాలి. జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు అందరు జిల్లా యంత్రాంగానికి అందుబాటులో ఉండాలి.



# మూడు రోజుల పాటు భారీ వర్ష సూచన

**లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-మిర్యాలగూడలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**-మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాస్‌రావు**

*మిర్యాలగూడ, ఆగస్టు 31 ప్రభాతవార్త*

రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ సూచన మేరకు మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలో వర్షాభావ ప్రాంతాలనుపరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శని, ఆది, సోమవారాల్లో అధిక వర్ష సూచన మేరకు డివిజన్ పరిధిలో లోతట్టు ప్రాంతాల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలన్నారు. వరద ముంపుకు గురయ్యే ప్రాంత వాసులు ఎత్తైన ప్రాంతాలకు చేరుకోవాలని కోరారు. అత్యావసర సహాయచర్యల కోసం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశామని, ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటలవరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. వరద ఉధృతి, ముంపు తీవ్రత, కాల్వకట్టలు దెబ్బతిన్నట్లయితే సెల్:8689295001 సమాచారంఅందించాలని కోరారు. ఆయన వెంట మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు, వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవిలున్నారు.



# పరిశుభ్రతకై పక్వాడ

మొదటి పేజీ తరువాయి

వర్షాలు కురుస్తున్నాయి. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దోమల తీవ్రతను తట్టుకోలేని పరిస్థితి నెలకొంది. దోమకాటుకు జనం జ్వరాల భారిన పడుతున్నారు. డెంగ్యూ, మలేరియా తదితర జ్వరాలతో జనం ఆసుపత్రుల బాటు పడుతున్నారు. ఏ ఆసుపత్రి చూసినా జ్వరాల భారిన పడిన రోగులతో నిండిపోయాయి. ఇప్పటికే ప్రభుత్వం, వైద్యశాఖ అధికారులు సీజనల్ వ్యాధులు ప్రజలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయినప్పటికి పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులు నిత్యం సూచిస్తున్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఈ క్రమంలో రాఊష ప్రభుత్వం విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతతో భాగంగా అవగాహన కల్పించేందుకు నేటి నుంచి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 15 వరకు స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు సిద్ధమయ్యారు. స్వచ్ఛత పక్షోత్సవాల్లో భాగంగా స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నల్గొండ జిల్లాలో 2,314 ప్రాథమిక పాఠశాలలు, 279 ప్రాథమికోన్నత, 617 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో వేలమంది విద్యార్థులు చదువుతున్నారు. వారిలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ పక్వాడ నిర్వహిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 700 ప్రాథమిక, 81 ప్రాథమికోన్నత, 217 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 1,126 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి జిల్లాలో 488 ప్రాథమిక, 70 ప్రాథమికోన్నత, 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో రోజుకో కార్యక్రమం చొప్పున పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో రోజుకో కార్యక్రమం చొప్పున నేటి నుంచి 15 రోజుల పాటు స్వచ్ఛ పక్వాడ నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 01న ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వచ్ఛత శపథం చేయాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 2,3 తేదీల్లో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి. పరిశుభ్రత ప్రాధాన్యతను తెలియజేయాలి. 4,5 తేదీలలో



సమాజానికి చేరువలో దినోత్సవం సందర్భంగా అన్ని పాఠశాలల్లో మొక్కలు నాటాలి. ఉపాధ్యాయులు, విద్యార్థులంతా భాగస్వామ్యమై మొక్కలు నాటే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, హరిత దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేయాలని, 7,8 తేదీలలో స్వచ్ఛత భాగస్వామ్యంలో భాగంగా విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించాలి. ఉపన్యాసం, వ్యాసరచన, క్విజ్ ఓటీలు నిర్వహించాల్సి ఉంటుంది. 9,10 తేదీలలో చేతులు పరిశుభ్రత గురించి తెలియజేయాలి. భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. ఎప్పటికప్పుడు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విషయమై అగాహన కల్పించాలి. 11వ తేదీన వ్యక్తిగత పరిశుభ్రత దినోత్సవం పాటించాలి. సమావేశాలు నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి. 12వ తేదీన సమాజంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం అంశంపై వివరించాలి. 13,14 తేదీలలో స్వచ్ఛతపై ప్రణాళికలను విద్యార్థులతోతయారు చేయించాలి. ప్రణాళిక బద్ధంగా పరిశుభ్రత పాటించే విషయంలో కార్యాచరణ అమలు చేయాలి. 15వ తేదీన పక్షోత్సవాలు ముగింపులో భాగంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తారు. ఈ సందర్భంగా సమావేశాలు నిర్వహించి పక్షం రోజుల్లో సాధించిన విజయాలను గుర్తు చేస్తారు. నేటి నుంచి స్వచ్ఛ పక్వాడ నిర్వహిస్తున్నందున విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సతమతమవుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో స్వచ్ఛ పక్వాడ్ నిర్వహించడం సమంజసమని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## వంతెన నిర్మాణ పనులు

# వేగవంతం చేయాలి

**..ఎంపి రఘువీర్‌రెడ్డి**

*త్రిపురారం,31ఆగస్ట్,ప్రభాతవార్త:*



కుక్కడం ప్రధాన రహదారిపై బాబుసాయిపేట వద్ద ఆర్‌అండ్‌బి శాఖ నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నల్లగొండ ఎంపి కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. వంతెన నిర్మాణ పనుల్లో భాగంగా రాకపోకల నిమిత్తం కింది భాగంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రహదారి కొట్టుకుపోవడంతో శనివారం ఆయన గజలాపురం వెళుతూ మార్గమధ్యలో కొట్టుకుపోయిన రహదారిని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి పరిస్థితులను పరిశీలించి వంతెన నిర్మాణంలో భాగంగా తాత్కాలికంగా రహదారి వర్షాలకు కొట్టుకు పోవడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టా లన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్,మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# గణేష్ మండప నిర్వాహకులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో శాంతియుత వాతావరణంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుటకు గాను పోలీస్ యంత్రాంగం ముందస్తు భద్రతా చర్యలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాలలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు ఆన్‌లైన్‌లో వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

**గణేష్ మండప నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలు**

మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. అధిక శబ్ద కాలుష్యం చేసే స్పీకర్లను ఏర్పాటు చేయరాదు. మండపాల వద్ద రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం పేకాట ఆడడం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడడంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఏలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదని ఎవరికైన ఏలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కు సమాచారం అందించాలి.

